సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

రైతన్నకు నష్టాలే...

- నకిలీ విత్తనాలు ఓ వైపు..అకాల వర్షాలు మరోవైపు
- రైతులను ఆదుకోవాలని నేడు మహా ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో ప్రతి ఏడాదీ రైతులు ఏదో ఒక రూపంలో నష్టపోతూనే ఉన్నారు. నకిలీ విత్తనాలు ఓ వైపు...అకాల వర్షాలు మరోవైపు రైతులకు నష్టాలను తెచ్చి పెట్టాయి. దేశానికి రైతే వెన్నెముక, రైతే రాజు అంటూ చెప్పడం తప్ప రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదు. ఈ ఏడాది కూడా నకిలీ విత్తనాలు, అకాల వర్షాల వల్ల జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.60 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం కర్నూలు ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించనున్నారు....

కౌతాళం మండలంలో నీట మునిగిన పంటలు (ఫైల్)

గతేడాది లాగా ఈ ఏడాది కూడా నకిలీ పత్తి విత్తనాలు రైతులకు నష్టాలను మిగిల్చాయి. గతేడాది అత్యధికంగా క్వింటా పత్తి రూ.12,500 వరకూ పలికింది. దీంతో ఈ ఏడాది పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపారు. కర్నూలు జిల్లాలో పత్తి సాధారణ సాగు 6.11 లక్షల ఎకరాలు కాగా సాధారణ సాగుకు మించి 6.46 లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొన్ని పత్తి విత్తనాల కంపెనీలు కల్తీ విత్తనాలను యధేచ్ఛగా అమ్మి సొమ్ము చేసుకున్నాయి. దిగుబడులు లేకపోవడంతో రైతులు నష్టాలను చవిచూశారు. కర్నూలు డివిజన్‌లో 1.02 లక్షల ఎకరాల్లో, ఆదోని డివిజన్‌లో 1.40 లక్షలు, ఎమ్మిగనూరు డివిజన్‌లో 1.29 లక్షలు, ఆలూరు డివిజన్‌లో 1.35 లక్షలు, పత్తికొండ డివిజన్‌లో 1.35 లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. నకిలీ విత్తనాల దాటికి 5 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టపోయింది. సూపర్ కాటన్, జంగి, ఆదిత్య, అఖిర, తడాకా, సూపర్, వింధ్య, లయన్, స్టాలిన్, 3228, కిలాడీ, 429 సూర్య, బిగ్‌బాస్, రాధిక, బిజి 2 వంటి 30 రకాల కంపెనీల విత్తనాలను కొని పంట దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోయారు. కోట్లల్లో రైతుల పెట్టుబడి మట్టిపాలైంది. నకిలీ పత్తి విత్తనాల కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు పలు దఫాలుగా ఆందోళనలు నిర్వహించారు.

అక్టోబర్ తొలి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో వర్షాలు కురిసాయి. కర్నూలు జిల్లాలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. ఈ అకాల వర్షం దెబ్బ పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు వాన దెబ్బకు పొలంలోనే కుళ్లిపోయాయి. జిల్లాలో ఖరీఫ్‌లో 19,655 ఎకరాల్లో వరి, జొన్న 95 ఎకరాల్లో, మొక్కజొన్న 8,325, కంది 48,034, వేరుశనగ 1,76,295, ప్రొద్దుతిరుగుడు 1,785, పత్తి 5,81,997, మిరప 30,472 ఎకరాల్లో సాగు చేశారు. వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా 12,522 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అక్టోబర్ 1న ఒక్క రోజు కురిసిన భారీ వర్షానికి 4,465 ఎకరాల్లో పంటలు పాడయ్యాయి. అక్టోబర్ 6న తుంగభద్రకు పెద్దఎత్తున వరద నీరు పోటెత్తడంతో 4,366 ఎకరాల్లో వివిధ పంటలు నీట మునిగాయి. ఎక్కువగా పత్తి 2,737 ఎకరాల్లో, వరి 370 ఎకరాల్లో, మిరప 524 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు పంట నష్టం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రైతులను మాండూస్ తుపాను వణికిస్తోంది. చిరు జల్లుల నుంచి మోస్తరు వర్షంతోపాటు ఈదురు గాలులు వీస్తుం డటంతో పంటలు దెబ్బతింటున్నాయి. పలు ప్రాంతాల్లో మిరప రైతులు కాయలు కోసి కల్లాల్లో ఆరబెట్టారు. ఈ సమయంలో వర్షం పడటంతో తడిసి ముద్దయింది. కళ్ల ముందే దిగుబడులు తడిసిపోవడంతో పలువురు కన్నీళ్లు పెట్టుకున్నారు. కర్నూలు జిల్లాలో 6,74,864 ఎకరాల్లో పత్తి సాగైంది. ఇప్పటికే ఒకటి, రెండుసార్లు పత్తి తీయడం పూర్తైంది. మూడో విడత పత్తి తీసేందుకు సిద్ధ మవుతున్న సమయంలో వర్షం పడటంతో తడిసి పనికిరాకుండా పోతోంది. ఏటా నవంబరు ఆఖరు, డిసెంబరులో పడుతున్న వర్షాలతో అన్నదాతలు నష్టపోతూనే ఉన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మిరప పంట 70 నుంచి 90 రోజుల మధ్యలో ఉంది. ఈ దశలో వర్షం కొనసాగితే భూమిలో తేమ శాతం పెరిగి మొక్కకు ఆహారం తీసుకునే శక్తి తగ్గిపోతుంది. ఫలితంగా దిగుబడులపై ప్రభావం పడుతుంది. కాయలు తెల్లగా మారిపోయే ప్రమాదముంది. ఖరీఫ్ సీజన్లో రైతులు మొక్కజొన్న సాగు చేయగా ప్రస్తుతం నూర్పిడి చేసి కల్లాల్లో ఆరబెట్టారు. ఈ దశలో వర్షం రావడంతో తడిసిపోయాయి. నాణ్యత దెబ్బతినడంతోపాటు వాటిని నిల చేసేందుకు రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. రబీ సీజన్లో నవంబరు రెండో వారం నుంచి జిల్లాలో మొక్క జొన్న సాగు మొదలైంది. కొందరు తొలివారంలో విత్తనాలు నాటారు. ఈ పరిస్థితుల్లో పొలాల్లో నీరు నిలిస్తే మొక్కలు చనిపోతాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. చేతికొచ్చిన వరి పంట కోత కోసుకోలేక, కోసిన వరి ధాన్యం కల్లాల్లో ఉండి తడవకుండా పట్టాలు కప్పుకుంటూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నేడు మహాధర్నా

నకిలీ పత్తి విత్తనాల వల్ల, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గురువారం కర్నూలు ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ బుధవారం తెలిపారు. ఈ ధర్నాలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర సమితి అధ్యక్షులు పి.రామచంద్రయ్య, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ ధర్నాలో కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉపాధి పనిదినాలు 150కు పెంచాలి

- మరిన్ని పనులను ఈ పథకానికి జోడించాలి
- కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు
- ఉపాధిలో లోటుబాట్లు సరిదిద్దేందుకే పర్యటన
- కేంద్ర కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ అశోక్ పంకజ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలోని ఆదోని పశ్చిమ ప్రాంతం నుండి ఎక్కువగా ఉపాధి కూలీలు వలస వెళ్తున్నారని అధికారులు ఉపాధి హామీ కేంద్రం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి కూలీలకు పని దినాలను 100 నుండి 150 రోజులకు పెంచాలని కమిటీ దృష్టికి తెచ్చారు. ఈ పథకం కింద ప్రస్తుతం చేపడుతున్న పనులనుతో పాటు ఇతర పనులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని కమిటీకి విన్నవించారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో ఉన్నలోటుపాట్లను తెలుసుకునేందుకే పరిశీలనకు వచ్చినట్లు కేంద్ర ఉపాధి హామీ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ అశోక్ పంకజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం రెండు రోజుల కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర బృందం మొదటి రోజు ఓర్వకల్ మండలంలోని తిప్పాయపల్లె ఓర్వకల్లు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో ఉపాధి హామీ పథకం అమలు తీరుపై జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అధ్యక్షతన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ అశోక్ పంకజ్, ప్రొఫెసర్ సోనాల్డ్ దేశాయ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ లోహిత్ దాస్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ చిన్న తాతయ్య, జాయింట్ కమిషనర్ శివప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ నాసరరెడ్డి పంచాయతీరాజ్ ఎస్ఇ సుబ్రహ్మణ్యం, డిఆర్‌డిఎపిడి వెంకటసుబ్బయ్యలు ఉన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు ప్రొఫెసర్ అశోక్ పంకజ్, ప్రొఫెసర్‌సోనాల్డ్ దేశాయ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని 15 సంవత్సరాల నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించాలంటే ఈ పథకంలో ఉన్న పనులకు లోతుగా అధ్యయనం చేసి , అదనంగా పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం క్షేత్రస్థాయిలో అమలుపరిచే సమయంలో సంతృప్తి పరిచే పనులేవి, అసంతృప్తి పరిచే పనులేవి, ఇంకా ఏ పనులు చేరుస్తే బావుంటుందని గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు కోరుకుంటున్నారనే విషయాలపై క్షేత్రస్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా గతంలో రాజధానిగా ఉండేదని, జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు 26 మండలాలు 484 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, కర్నూలు రాయలసీమకు ముఖద్వారమని, జిల్లాలో 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం 22.72 లక్షల జనాభా ఉన్నారని నివేదించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఆదోని డివిజన్లోని కౌతాళం మండలంలోని కెనాల్ ప్రక్కన ఉన్న వల్లూరు గ్రామంలో ఉపాధి పనులకు రావడంలేదని అదే మండలంలోని ఎరిగేరి, హల్వి, అగస్తనూరు గ్రామాలలో ఉపాధి పనులకు వేల సంఖ్యలో వస్తున్నారని వారు పని దినాలు నూరు నుండి 150 కి పెంచితే బాగుంటుందని కోరుతున్నారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో వర్షాధార భూములు ఉన్న ప్రాంతాల్లో 5 ఎకరాలకు ఎక్కువ ఉన్న రైతాంగానికి పనులు కల్పించలేకపోతున్నామని అలా కాకుండా పది ఎకరాల వరకు పెంచితే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన కేంద్ర బృందం

సమావేశానికి ముందు సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం , పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్‌కు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ మెంబర్లు తిలకించారు. జిల్లాలో నీటి వనరులు ఎలా ఉన్నాయని పంటలు బాగా పండుతున్నాయా అన్న విషయాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

తెగ తాగేశారు...

- రెండు రోజుల్లో 17 కోట్ల మద్యం విక్రయాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నూతన సంవత్సరం సందర్భంగా మందు బాబులు తెగ తాగేశారు. రెండు రోజుల్లో రూ.17.04 కోట్ల మద్యం విక్రయాలు సాగాయి. కొత్త ఏడాదిని పురస్కరించుకుని మద్యం దుకాణాల్లో విక్రయ సమయాన్ని అర్ధరాత్రి వరకు పెంచారు. మందుబాబులు దుకాణాల వద్ద కిక్కిరిసి కనిపించారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం మద్యం షాపుల వద్ద రెండు రోజుల పాటు సందడి వాతావరణం కనిపించింది. హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, దాబాలు, మినీ ఫంక్షన్ హాళ్లలో మందుబాబులు మద్యం మత్తులో చిందులేశారు. పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ లెక్క చేయలేదు. కర్నూలు జిల్లాలో 78 మద్యం షాపుల ద్వారా 8.61 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఇందులో డిసెంబర్ 31న రూ. రూ.4.81 కోట్లు, జనవరి 1న రూ.3.80 కోట్ల మద్యం అమ్మకాలు సాగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. 27 బార్ల ద్వారా రూ.70 లక్షల దాకా అమ్మకాలు సాగినట్లు బార్ల యాజమాన్యాలు తెలిపాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి 1 గంట వరకు రూ.9.81 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అదేరోజు రాత్రి 10 గంటల వరకు రూ.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 10 గంటల నుంచి 1 గంట వరకు రూ. 4 కోట్లకుపైగా అమ్మకాలు జరిగాయి. దీంతో ఒక్కరోజే రూ.9.81 కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. మరుసటి రోజు జనవరి 1న రూ. 7.59 కోట్ల మద్యం విక్రయించారు. ఈ రెండు రోజుల్లోనే మందు బాబులు రూ.17.04 కోట్ల మద్యం తాగేశారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో 166 మద్యం దుకాణాలు, 48 బార్లు ఉన్నాయి. మామూలు రోజులలో ఒక్కో జిల్లాలో రూ. 2.50 కోట్ల వ్యాపారం సాగేది. ఈ రెండు రోజులు మూడింతల ఎక్కువ వ్యాపారం జరిగింది. గత ఏడాది కేవలం రూ.3.50 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా ఈ ఏడాది భారీ స్థాయిలో విక్రయించారు.

168.65 క్వింటాళ్ల

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాలో బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లో సుమారు 168.65 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా ఎస్‌పి కె.తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు రాబడిన సమాచారం మేరకు విజిలెన్సు అధికాలు మంత్రాలయం మండలం, తుంగభద్ర గ్రామం వద్ద పిడిఎస్ బియ్యాన్ని తప్పుడు దస్తావేజులు పెట్టుకొని అక్రమంగా తరలిస్తున్న లారీని పట్టుకుపట్టుకొని మొత్తం 342 బస్తాల (168.65 క్వింటాళ్ల) పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. బియ్యాన్ని ఎమ్మిగనూరు ఎంఎల్ ఎస్ పాయింట్‌లో అప్పగించామన్నారు. మాధవరం పోలీసు స్టేషన్‌లో లారీని అప్పగించి, అక్కడ దొరికిన రాయచూరు మాన్వి గ్రామానికి చెందిన బియ్యం బ్రోకరు కురువ లింగరాజు, సజ్జలగుడ్డ గ్రామానికి చెందిన లారీడ్రైవరు రాచప్ప, లారీక్లీనరు శంకరగౌడ, మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామానికి చెందిన పిడిఎస్ బియ్యం వ్యాపారి ఎరుకలి నాగేంద్ర, రాయచూరు మండలం మాన్వి గ్రామానికి చెందిన పిడిఎస్ బియ్యం వ్యాపారి వీరభద్ర గౌడ లపైన కేసు నమోదు చేశామన్నారు. ఈ రైడు నందు విజిలెన్సు విజిలెన్సు తహసీల్దార్ వెంకటనారాయణ, విజిలెన్సు ఎస్ఐ హనుమంతయ్య, ఆర్ఎస్ఐ నగేష్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తాహసీల్దార్ రవీంద్రనాథ రెడ్డి, విజిలెన్సు కానిస్టేబుళ్లు జమాల్‌షా, జిలానీలు పాల్గొన్నారు. మాధవరం పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- సిఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు
- తాగు, సాగు నీటి ప్రాజెక్టుల సాధనకకు కృషి
- ప్రెస్ మీట్‌లో జెడ్‌పి చైర్మన్ పాపిరెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

అభివృద్ధికి కేరాఫ్‌గా జిల్లాపరిషత్ ఉండేలా పరిపాలన చేస్తామని జిల్లా పరిషత్ ఛైర్మన్ పాపిరెడ్డి ఈ పదవి రావడానికి తమ పై నమ్మకం తో ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. పాటు ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. ఏడాది పాలన విజయవంతం చేయడానికి ప్రోత్సాహాన్ని అందించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జెడ్పిటిసీలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పాపిరెడ్డికి జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభినందనలు తెలిపారు. ఏడాది పాలన విజయవంతం అయిన సందర్భంగా జిల్లా పరిషత్ లోని ఆయన ఛాంబర్ లో ఎర్రబోతుల పాపిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది లో ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి చేశామని ,ఎన్నో ఏళ్లుగా ఎంపిడిఒల ప్రమోషన్‌లను చేసిన ఘనత వైసిపికి మాత్రమే దక్కిందన్నారు. దాదాపు 200 మందికి పదోన్నతులు లభించామన్నారు. జల జీవన్ మిషన్ కింద కర్నూలు జిల్లాలో రూ.400 కోట్లు, నంద్యాల జిల్లాకు రూ.172 కోట్లకు పరిపాలన ఆమోదంపొందిందని, త్వరలో మంజూరు అవుతున్నాయన్నారు. ఇప్పటిదాకా 4 సర్వ సభ్య సమావేశాలు, 6 స్థాయి సంఘాల సమావేశాలు ఏర్పాటు చేశామని అందులో 107 సమస్యలను జెడ్పిటిసిలు అడుగగా 93 పరిస్కారం అయ్యాయని మిగిలినవి ప్రభుత్వం నుండి వచ్చేవి కొన్ని పరిస్కారం దిశలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఉండే ప్రజా పరిషత్ ఆస్తులను భూములను పరిశీలించి తగు చర్యలు తీసుకుని అభివృ కి దోహద పడేలా షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగనన్న కాలనీల్లో తక్షణమే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేలా ఆదేశించామని

బోర్లు వేసుకుని తాగు నీటికి ఇళ్ల నిర్మాణాలకు అందుబాటులో విద్యుత్ కూడా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. కర్నూలు జిల్లా తాగు, సాగు నీటికి ఎగువన ఒక రిజర్వాయర్ నిర్మాణం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ,ఐఎబి లో తీర్మానం కూడా చేశామన్నారు.రాబోయే రోజుల్లో జిల్లాను అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుని అందరి ఆలోచనలు, సలహాలు, సూచనలు స్వీకరించి అడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఆత్మకూరు జడ్‌పిటిసి శివశంకర్ రెడ్డి, చైర్మన్ సిసి.అశ్విని కుమార్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ డౌరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ ఇందిర, యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెల్దుర్తి

యుటిఎఫ్ 2023డైరీ ,క్యాలండర్ ,అధ్యాపక దర్శినిని ఎంఇఒ ఇందిర ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ అధ్యాపక దర్శినిలో ఉన్న జిఒలు ఉపాధ్యాయులకు ఏంటో ఉపాయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రతి ఉపాద్యాయుడు ఈజిఒ తెలుసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యాదర్శి జయరాజ్, మండల యుటిఎఫ్ అధ్యక్షుడు పి.రంగన్న ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మండల ఆర్థిక కార్యదర్శి నాగరాజ్ ,మండల కార్యదర్శి రాము యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు నాగేంద్రయ్య,సుబ్బయ్య,మోహన్ రాజ్,సీనియర్ నాయకులూ వెంకటేష్,కె.పెద్దరంగస్వామి చిన్న రంగన్న ,తిమ్మన్న మౌలాలి సురేంద్ర,నాగ మద్దయ్య , లక్ష్మి ప్రసన్న , సువర్ణ , సుబ్బమ్మ యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు అసత్య ప్రచారాన్ని తిప్పికొడదాం

వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పెన్షన్ల విషయంలో టిడిపి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పకొడుదామని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని రాంబోట్ల దేవాలయం వీధిలో వైఎస్ఆర్ పెన్షన్ పెంపుపై అవగాహన సభను నిర్వహించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో 2,43,354 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని, వారి కోసం ప్రతి నెలా రూ.67.61 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం ఆర్థిక భారాన్ని భరిస్తోందన్నారు. పింఛన్ మొత్తాన్ని పెంచుతూ పోతున్నా కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హుల పింఛన్లు తొలగించడం లేదన్నారు. జనవరి నెలలో కొత్తగా 8,860 పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పింఛన్ రూ.2,500 నుంచి రూ.2,750కి పెంచడంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 3వ వార్డ్ షైక్ పర్వీన్, 4వ వార్డ్ అర్షియా పర్వీన్, 5వ వార్డ్ సుజాతమ్మ, 6వ వార్డ్ నీలోఫర్, 7వ వార్డ్ జుబేర్ అహ్మద్, వైసిపి నాయకులు రియాజ్ బాబా, శేషు యాదవ్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రామ్‌లింగేశ్వర్ పాల్గొన్నారు.

నవరత్నాలే మళ్లీ అధికారంలోకి తెప్పిస్తాయి

మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్యే కాటసాని ధీమా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గత మూడున్నర ఏళ్లుగా అమలు చేస్తున్న నవరాత్రులే వైసిపి ప్రభుత్వాన్ని మళ్ళీ అధికారంలోకి తెప్పిస్తాయని కర్నూలు నగర మేయర్ బివై. రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం టెలికాం నగర్ పార్కులో 19, 20, 21 వార్డుల పింఛన్ లబ్దిదారులతో పింఛన్ పెంపు వారోత్సవాలు నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక కొత్త పెన్షన్ ఇవ్వాలంటే ఎవరో ఒకరు చనిపోతే గాని కొత్త వారికి పెన్షన్ రాదని, మళ్ళీ జన్మభూమి కమిటీలకు లంచాలు చెల్లించే సంస్కృతి ఉండేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సిఫారసులు, లంచాలకు తావు లేకుండా అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గతంలో పెన్షన్ తీసుకోవడానికి ఒక రోజంతా లబ్దిదారులు క్యూలో నిలబడాల్సి ఉండేదని, ఇప్పుడు దానికి పూర్తి భిన్నంగా ఇంటి వద్దకే 1వ తేది తెల్లవారుజామునే పెన్షన్ ఇంటి దగ్గరికే సిఎం జగన్ పంపిస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో 34503 పింఛన్ దారులు ఉన్నారని కొత్తగా 1260 మందికి పింఛన్లు మంజూరయ్యాని

మాట్లాడుతున్న మేయర్ బివై.రామయ్య వేదికపై ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తదితరులు

పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ దేశంలో ఈ స్థాయిలో పింఛన్లు డబ్బులిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. 39 లక్షలున్న పింఛన్లను సిఎం జగన్ ఏకంగా 64.06 లక్షలకు పెంచి ఇస్తున్నరని, చంద్రబాబు రూ.400 కోట్లిస్తే ఇప్పుడు నెలకు రూ.1,765 కోట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, ఇతర నాయకులు పాల్గొన్నారు.

టిడిపి సభను అడ్డుకోవడం సరికాదు : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నిర్వహించే సభను వైసిపి ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకోవడం దారుణమని టిడిపి పాణ్యం ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరువెంకటరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు ఇందిరమ్మకట్ట అంబేద్కర్

జిఒ నెంబర్ 1 ప్రతులను తగులబెడుదున్న గౌరు దంపతులు

విగ్రహం వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. గౌరుచరిత రెడ్డి, గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ కుప్పం లోని నాలుగు మండలాల్లో చంద్ర బాబు పర్యటించనున్నారని, టిడిపి కార్య కర్తలను పోలీసులు అడ్డుపడి కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1 ప్రతులను తగలబెట్టారు.

రవీంద్ర ,శ్రీకష్ణ కళాశాలల వార్షికోత్సవం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు అబ్బాస్‌నగర్ లోని శ్రీకష్ణ , రవీంద్ర జూనియర్ కళాశాలలు సంయుక్తంగా కళాశాల వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల హ్యుమానిటీస్ హెచ్ఒడి డాక్టర్ సునీత, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషశ్రీ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య ,రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మమతా మోహన్ లు పాల్గొన్నారు. డాక్టర్ సునీత మాట్లాడుతూ నేడు విద్యార్థులకు అనేక రకాల వసతులతో కూడిన కళాశాలలు అందుబాటులో ఉన్నాయన్నారు. గతంలో మహిళలు చదువుకోవాలంటే ఎక్కువగా అవకాశాలు ఉండేవి కాదన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని, మీరందరూ గొప్పగా ఎదగాలని కృతనిశ్చయంతో ఈ ఇంటర్మీడియట్ విద్యను అద్భుతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ ఒక అద్భుత దశ అని, భావి జీవితానికి నాంది పలికేదన్నారు. ఎవరు నిర్లక్ష్యం చేయకుండా చదవాలన్నారు. జి పుల్లయ్య మాట్లాడుతూ నేడు విద్యార్థి ఎంత మేధస్సుతో బయటికి వస్తే అంత అద్భుత భవిష్యత్తు ఉండబోతుందన్నారు. రాబోయే రోజుల్లో మన జీవితం బంగారుమయం కావాలంటే నేడు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మన ప్రయత్నంలో లోపం లేకుండా చూసుకోవాలన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఎవరూ కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళికా బద్ధంగా చదవాలన్నారు. డాక్టర్ మమతామోహన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, సమన్వయకర్త డి.సురేంద్రనాథ్ రెడ్డి ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.



వార్షికోత్సవంలో హెచ్ఒడి సునీత, జిల్లా పుల్లయ్య , తదితరులు

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మద్దెల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు లీగల్

ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాసిటర్స్ , ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ 1999 చట్టం కింద నమోదైన కేసులలో ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించటానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది మద్దెల శ్రీనివాస రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. బుధవారం ఆమేరకు కర్నూలు జిల్లా న్యాయస్థానంలో భాద్యతలు స్వీకరించారు. ఆయన 2002 వ సంవత్సరం నుంచి కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా నమోదుచేసుకొని తన వత్తిని కొనసాగిస్తున్నారు. డిపాసిటర్స్ చట్టానికి సంబంధించిన కేసులు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో విచారణ జరగనున్నాయి. ఈయన ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు. మద్దెల శ్రీనివాస రెడ్డి నియామకం పట్ల అలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు)కేంద్ర కమిటీ సభ్యులు కె.కుమార్, జిల్లా నాయకులు యస్.లక్ష్మన్న, రవి హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాదులు శీలం శివరామ కృష్ణ ప్రసాద్, ఎంఎల్ శ్రీనివాసరెడ్డి, వై. శ్రీనివాసులు, పి.సువర్ణ రెడ్డి, కె.రాజమోహన్ రెడ్డి, బి.లోకేశ్వర్‌రెడ్డి, శ్రీకొండ మనోహర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పాలురు రవిగువేర, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎం. అర్.కృష్ణ, కాటం రంగడు హర్షం వ్యక్తం చేశారు.

ఫ్యాప్టో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా చైర్మన్‌గా గోకారి

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్ : ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల జిల్లా నూతన కార్యవర్గం బుధవారం సాయంత్రం ఎన్నికయింది.జిల్లా చైర్మన్గా గోకారి (ఎస్‌టియు) సెక్రటరీ జనరల్ గా తిమన్న(డిటీఎఫ్)లు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా రాష్ట్ర కో చైర్మన్ కె.ప్రకాష్‌రావు, కార్యవర్గ సభ్యులు జి.హదయ రాజుగా హెచ్. తిమ్మన్న హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా కార్య వర్గంలో కో చైర్మన్లుగా జి.భాస్కర్, బిటిఎటి సాయిబాబా (ఎస్‌ఎస్టీ), హకీమ్ మోయిన్ భాష (రుటా), రామాంజినేయులు (ఎపిటిటిఎ) డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా జె ఏల్లప్ప (యుటిఎఫ్), నాగరాజు ఎపిటిఎఫ్ 257 మరియానందం ఎపిటిఎఫ్ 1938 , జిల్లా ఆర్థిక కార్యదర్శిగా అర్.సేవాలాల్ నాయక్ (ఆప్టా) కగ్రీవంగాఎన్నికయ్యారు. రాష్ట్ర పరిశీలకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు.

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి-పత్తికొండ: భార్యను హత్య చేసిన సంఘటన పత్తికొండలో చోటుచేసుకుంది. పత్తికొండ సిఐ మురళీమోహన్ వివరాల మేరకు. పత్తికొండ పట్టణంలోని జయం తండా గ్రామానికి చెందిన రెడ్డి నాయక్ గౌరీబాయ్ అనే దంపతులు ఆదోని రోడ్డు మార్గంలో హోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం రెడ్డి నాయక్ గౌరీ బాయ్‌ని కత్తితో అతి దారుణంగా హత్య చేశారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన గౌరీ బాయ్‌ని ప్రభుత్వాసుపత్రికి తరలించామని తెలిపారు. రెడ్డినాయక్ పరారీలో ఉన్నారని తెలిపారు. ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - హోళగుంద

పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ప్రతి అంశాన్ని ప్రాక్టికల్‌గా ఒకటికి పది సార్లు చేయాలని తెలిపారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఐఇఆర్‌టి ద్వారా పరికరాలు పంపిణీ : బ్రెయిలీ జయంతి సందర్భంగా ఐఇఆర్‌టి వికలాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్లు-2, సిపి చైర్స్-2, వీల్ చైర్స్ 10 తదితర పరికరాలను ఎంఇఒ ఈరన్న చేతుల మీదుగా ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామలక్ష్మి పంపిణీ చేశారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చండి : ఎస్‌ఎఫ్‌ఐ వినతి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నిత్య, నాగరాజు వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ డిఇఒ జున్సన్ సుకుమార్, సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి డాక్టర్ వేణుగోపాల్, ప్రతినిమాయ పాఠశాల సమన్వయకర్త శ్రీనివాసులు, సిఎంఒ రాజేశ్వరి, ఎంఇఒ ఈరన్న, సిఆర్‌పిలు లక్ష్మప్ప, రేణుక, తుకారం, కంప్యూటర్ ఆపరేటర్ పంపాపతి, సాయి బేస్ పాల్గొన్నారు.

చదువు మధ్యలో ఆగకూడదు

- సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి - హోళగుంద

విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకూడదని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం హోళగుందలో సీజనల్ హాస్టల్ (కాలానుగుణ వసతి గృహం)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీవరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూపుకు కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. తల్లిదండ్రులు వలసలు వెళ్లడం వల్ల వారి పిల్లలు కూడా వెళ్తున్నారని, విద్యార్థుల చదువు మధ్యలో ఆగకూడదని జిల్లాలో 71 సీజనల్ హాస్టళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతేడాది వలసలు వెళ్లడం సర్వసాధారణమన్నారు. సమయానికి వర్షాలు కురువకపోవడం, వర్షాలు కురిసినా పంటలు చేతికి రాకపోవడం వల్ల వలసలు వెళ్తున్నట్లు తెలిసిందని అన్నారు. ప్రతినిమాయ పాఠశాల అధికారి శ్రీనివాసులు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజేశ్వరి, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ నాగరాజు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ వేణుగోపాల్

చీకటి జిఒలతో భయపెట్టడం తగదు

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

రోడ్డుషో, బహిరంగ సభలు నిర్వహించరాదని వైసిపి ప్రభుత్వం జారీ చేసిన చీకటి జిఒలను ప్రతి ఒక్కరూ ఖండించాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. బుధవారం మండంలోని చిన్న హరివాణం, చిన్న గోనెహాల్ గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సభలకు ప్రజావెల్లువ మొదలైనప్పటి నుంచి, వైసిపి కుట్రలు ఇంకా మొదలు కాలేదని అనుకున్న నేపథ్యంలో జిఒల పేరుతో వేధింపులకు దిగడం తగదన్నారు. టిడిపి హయాంలో ఇలా చేస్తే 'మీరు, మీ కుటుంబ సభ్యులు ప్రజల్లోకి వెళ్లగలిగేవారా జగన్ మోహన్ రెడ్డి' అని ప్రశ్నించారు. వైసిపి వైఫల్యాల వల్ల ఎంత మంది అమాయకుల ప్రాణాలు పోయినా కనీసం స్పందించని ముఖ్యమంత్రి ర్యాలీలు, సభలు రద్దు చేశాడంటే చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఎంత భయపడుతున్నాడో అర్థమవుతుందని విమర్శించారు. నాయకులు బుద్ధారెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, తిమ్మప్ప, వెంకటేష్, మహబూబ్ బాషా, సుబ్బు, సదుల్లా, బాలాజీ, ప్రతాప్‌రెడ్డి, శేషిరెడ్డి, రవి, సయ్యద్, విరుపాక్షి రెడ్డి, మల్లికార్జున స్వామి, వీరేష్ వెంకట్ రెడ్డి ఉన్నారు.

'ఇదేం ఖర్మ'లో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు, ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న బైపాస్ రోడ్డుకు సర్వేను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణ శివారులోని నెట్టేకల్లు గ్రామ సమీపంలో జాతీయ రహదారి బైపాస్ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నెట్టేకల్ క్రాస్ నుంచి అభయ ఆంజనేయ స్వామి, ఎమ్మిగనూరు రోడ్డు నుంచి ఆలూరు రోడ్డు లక్ష్మమ్మ అవ్వ ఆర్చి వరకు రూ.104 కోట్లతో 167వ జాతీయ రహదారి బైపాస్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 7.5 కిలోమీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పు రహదారి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు తీరతాయని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, తహశీల్దార్ వెంకటలక్ష్మి, జాతీయ రహదారి విభాగ అధికారి ఇందిరా, వైసిపి స్టేట్ సెక్రటరీ నరసింహమూర్తి, మార్కెట్ యార్డు ఛైర్మన్ మహ్మద్ బాష, వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వైసిపి సీనియర్ నాయకులు కామాక్షి నారాయణ పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

పేదల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ సామాజిక పింఛన్ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ మొదటి లక్ష్యమని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛను అందిస్తున్నామని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు వృద్ధాప్య, వితంతువు, వికలాంగ, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పింఛన్లు ఇస్తున్నామని వివరించారు. వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, మండల నాయకులు గురునాథ్ రెడ్డి, మండగిరి శేషిరెడ్డి, సర్పంచులు వరదప్ప, రాము, మెడికల్ నాగరాజు, హనుమంతప్ప, వీరేష్, గరిజప్ప, ఈరప్ప, బజారప్ప, సంతోష్, మీసేవ నాగరాజు, మల్లి రెడ్డి, ఇఒఆర్‌డి జనార్ధన పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక : పట్టణంలోని వాల్మీకి నగర్ 1వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరాయి. వాల్మీకి నగర్, బోయగేరికి చెందిన అంజి, తిమ్మప్ప, లాలప్ప, నాగిరెడ్డి, ఉదయ్‌కుమార్, ఉదయ్, వెంకటేష్ దాదాపు 20 కుటుంబాలు వైసిపిలో చేరారు. గతంలో వీళ్లందరూ టిడిపిలో ఎన్ని సంవత్సరాలు కష్టపడినా గుర్తింపు లేదని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో చేరామన్నారు. వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, పట్టణ అధ్యక్షులు దేవా పాల్గొన్నారు.

టిడిపి నాయకుల మాటలు నమ్మొద్దు

ఆదోని : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న జన రంజక పాలనను చూసి ఓర్వలేక టిడిపి నాయకులు చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కోరారు. ఆదోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలో సుమారు 17 వేల పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. కొత్తగా 777 మందికి మంజూరయ్యాయని చెప్పారు. పట్టణ శివారులోని జగనన్న కాలనీలో సుమారు 3500 ఇళ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైస్ ఛైర్మన్‌లు మహ్మద్ గౌస్, నరసింహులు, కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఫయాజ్, వసీం, ఉస్మాన్, ఇంతియాజ్, సురేష్, లక్ష్మి, చలపతి, చిన్న, రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రధానోపాధ్యాయులును సన్మానిస్తున్న నాయకులు

స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే

- ఎంఇఒ కోమలదేవి

ప్రజాశక్తి-ఆలూరు

స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అని ఎంఇఒ కోమలదేవి తెలిపారు. బుధవారం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ కోమలదేవిని, జిల్లాలో ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు కేటగిరీలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన హేమలతను సన్మానించారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల కోసం, మహిళలను చైతన్య పరిచేందుకు విద్యనందించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనంతరం యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాసీం, మండల అధ్యక్ష, కార్యదర్శులు బసవరాజు, సురేష్, జంబులింగయ్య, రూప, వహిదా, మంగయ్య, రంగనాథ్ పాల్గొన్నారు.

నేడు కౌలుట్లలో తలనీలాలు, టెంకాయల వేలంపాట

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో కొలువైన శ్రీకౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం తలనీలాలు, టెంకాయల వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ హనుమంతు రెడ్డి, ఇఒ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. వేలంపాటలో పాల్గొనే వారు టెంకాయలకు రూ.10 వేల ధరావతు, తలనీలాలకు రూ.50 వేలు ముందుగానే చెల్లించాలని తెలిపారు. ఉదయం 11 గంటల్లోపు ఆలయ ప్రాంగణానికి చేరుకుని ధరావతు చెల్లించి వేలం పాటలు పాల్గొనాలని కోరారు. వేలంపాట దక్కించుకున్న వారికి ఏడాది పాటు నిర్వహణ ఉంటుందన్నారు.

వైసిపికి రోజులు దగ్గర పడ్డాయి

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి నియంతృత్వ పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రాలయంలోని ఎస్సీ కాలనీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు హద్దు లేకుండా పోయిందని విమర్శించారు. కుప్పంలో చంద్రబాబు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భీమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కుమారుడు భీమిరెడ్డి సాయి శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత జిల్లా నాగశయన దేశాయ్, సహాయ కార్యదర్శి షేక్ గౌస్, కర్ణ, గణేష్, కోన రాజారెడ్డి, కోన రమేష్ రెడ్డి, నాయకులు చిన్న సుంకప్ప, హండే హనుమంతు, వట్టెప్ప గారి నరసింహ, వనికె నాగరాజు, గణేకంటి రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఏబు పాల్గొన్నారు.

ప్రజలకు సమస్యలు వివరిస్తున్న దివాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న సర్పంచి

గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం

- సర్పంచి అరుణ్ కుమార్

ప్రజాశక్తి - దేవనకొండ

తెర్నేకల్ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సర్పంచి అరుణ్ కుమార్ తెలిపారు. బుధవారం సచివాలయ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వివరాలు, 15వ ఆర్థిక సంఘం నిధుల గురించి, జమ అయిన అమౌంట్, ఖర్చులు వివరాలు ప్రజలకు వివరించారు. పింఛన్లు, గృహ నిర్మాణం, నీరు, పారిశుధ్యం, విద్యుత్, వీధి దీపాలు, సిసి రోడ్ల గురించి పలు పనులపై చర్చించారు. ఉప సర్పంచి సులోచనమ్మ, ఎంపిటిసి

'గడపగడపకు' ద్వారా సమస్యలు తెలుస్తాయి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

'గడపగడపకు మన ప్రభుత్వం' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు తెలుస్తాయని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో వైసిపి యువనేత వై.ప్రదీప్ రెడ్డితో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి మంజూరైన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలను సందర్శించడం వల్ల గ్రామాల సమస్యలే కాకుండా ప్రతి ఇంట్లోని అర్హులకు సంక్షేమ పథకాలు సేవలు అందుతున్నాయా లేదా అనే విషయాలు తెలుస్తాయని తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, జడ్‌పిటిసి మజ్జిగ గోవిందమ్మ కుమారుడు రోగప్ప, నాయకులు బొజ్జప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

ప్రభుత్వం నుంచి మంజూరైన కొత్త పింఛన్లను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పంపిణీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన వారికి పింఛన్లు తప్పకుండా మంజూరవుతాయని, అర్హతనే ప్రామాణికంగా ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు.

ఎమ్మెల్యేను, యువనాయకుని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సిఐ, ఎస్ఐ

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి సిఐ భాస్కర్, ఎస్ఐ కిరణ్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలోని ఆయన స్వగృహంలో కలుసుకుని పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో బాధ్యతగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.

మోసాలను కప్పి పుచ్చుకోవడానికే జిఒ 1 : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి నియంతలా పరిపాలిస్తున్నారని, వారి మోసాలను కప్పి పుచ్చుకోవడానికే జిఒ 1 తెచ్చారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి మండి పడ్డారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి పాలన గురించి, జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయాల గురించి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, టిడిపి నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలలోకి వెళ్లి ఎండగడుతుంటే జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. చంద్రబాబుకు, టిడిపికి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి జిఒ 1 విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ.. దీక్షా దక్షత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

క్రీడలతో యువతలో క్రమశిక్షణ అలవడుతుందని 34వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రమేష్ తెలిపారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లు జరుగుతున్నాయి. బుధవారం పట్టణంలోని వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో ఎఫ్‌ఎం హాస్పెట్ లెవెన్ జట్టు విజేతగా నిలిచింది. 9 బంతుల్లో 35 పరుగులు చేసిన పవర్‌కు ఎఫ్‌ఎం హాస్పెట్ లెవెన్ ప్లేయర్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'ను రమేష్ చేతులమీదుగా అందజేశారు. ఆర్గనైజర్ డి.నజీర్ అహ్మద్, సయ్యద్ చాంద్, రిటైర్డ్ బిఎస్‌ఎఫ్ జవాన్ శివ కుమార్ పాల్గొన్నారు.

'పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి'

ప్రజాశక్తి - ఆదోని

పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షులు భరత్ కుమార్, కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మిగనూర్ సర్కిల్ వద్ద భిక్షాటన చేస్తూ నిరసన చేపట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అమ్రేష్, నాగరాజు, గౌస్, తిమ్మప్ప, సూర్య ప్రకాష్, వినోద్, సాగర్, అంజి, గణేష్, పవన్, విజయ్, శీను పాల్గొన్నారు.

పగటి వేషగాళ్లు ఎవరో ప్రజలే తేలుస్తారు : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

ప్రతిపక్ష నాయకులైన తమను పగటి వేషగాళ్లుగా ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సంబోధించడం తగదని, ఎవరు ఏమిటో వచ్చే ఎన్నికల్లో ప్రజలే తేలుస్తారని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. బుధవారం పట్టణంలోని సిటీ ప్రెస్ కాంపౌండ్‌లో ఉన్న వారి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మైనార్టీ నాయకులు సౌదీ రావుఫ్, ఎల్‌ఎల్‌సి మాజీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, ఆత్మ మాజీ ఛైర్మన్ ఫక్రుద్దీన్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ రామచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దౌర్జన్యాలు, భూ కబ్జాలు, అక్రమాలకు తాము పాల్పడడం లేదన్నారు. నారాయణపురంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని తమను పగటి వేషగాళ్లుగా అభివర్ణించడం సమంజసం కాదని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తున్న తమకు ప్రజల నుంచి స్పందన వస్తుందని, దీనిని చూసి జీర్ణించుకోలేక కించపరచడం సమంజసం కాదని అన్నారు. బైపాస్ రోడ్డు, పట్టణంలో రోడ్డు వెడల్పు, డిగ్రీ కళాశాల నిర్మాణం, సర్వేల పేరుతోనే కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసాలు, అక్రమాలు తమకు తెలుసని, త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. నాయకులు సోమశేఖర్ రెడ్డి, గోపాల్, శీను, సుధాకర్, గోవిందు, ఫక్కీరప్ప ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

చంద్రబాబు యాత్రను అడ్డుకోవడం పట్ల నిరసన

కుప్పంలో చంద్రబాబు రోడ్డుషోను పోలీసులు అడ్డుకోవడం తగదని టిడిపి నాయకులు మండిపడ్డారు. యాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ కూడలిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనుమతి ఉన్న కార్యక్రమాన్ని అడ్డుకోవడం చూస్తుంటే ముఖ్యమంత్రి జగన్ భయపడుతున్నారన్నది స్పష్టం అవుతోందన్నారు. నాయకులు గుడిసె కృష్ణమ్మ మదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, బసాపురం రామస్వామి, సౌదీ రావుఫ్, ఫక్రుద్దీన్, రామచంద్రప్ప, సోమశేఖర్ రెడ్డి, గుడిసె శ్రీరాములు, విఎం.గోపాల్, బిటి.సీనా, ఫక్కీరప్ప ఉన్నారు.

వికలాంగుల ఆశాజ్యోతి బ్రెయిలీ

ప్రజాశక్తి - ఆదోని

వికలాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం పట్టణంలోని తిరుమల నగర్ భవిత పాఠశాలలో సమగ్రశిక్ష సహకారంతో లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లిపిని కొనుగొని అంధ విద్యార్థుల్లో మనోధైర్యాన్ని, ఆత్మ స్థైర్యాన్ని నింపారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల ఉన్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. అంధ విద్యార్థులకు ఆటలు, పాటలు పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల సమక్షంలో బహుమతులు ప్రదానం చేశారు. ఇఇ కోఆర్డినేటర్ గోపీనాథ్, అలెక్స కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సిఎంఒ రాజేశ్వరి, అంధ ఉపాధ్యాయులు బిటి.లక్ష్మన్న, ప్రధానోపాధ్యాయులు నిర్మలమ్మ, షమీమ్, ఐఇఆర్‌టి శాంతకుమార్, మౌనిక, సంయుక్త పాల్గొన్నారు.

అంధులకు బ్రెయిలీ వెలుగు రేఖ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రపంచంలోని కొన్ని కోట్ల మంది అంధుల జీవితాలకు లూయిస్ బ్రెయిలీ వెలుగు రేఖ అని సామాజిక వేత్త, డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు తెలిపారు. బుధవారం ఎమ్మిగనూరు తాలూకా వికలాంగుల సంక్షేమ కమ్యూనిటీ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న అంధురాలు ఎం.నిర్మలను సన్మానించారు. అనంతరం మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, విహెచ్‌పిఎస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బీసీ.నాగరాజు మాట్లాడారు. బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను వారసత్వంగా కొనసాగించాలని కోరారు. విహెచ్‌పిఎస్ అధ్యక్షులు కె.రామాంజనేయులు, తాలూకా ఈసీ మెంబర్ వి.నరసింహులు, ఎంపిటిసి కె.విజయ్ లక్ష్మి, మండల అధ్యక్షులు బి.శ్రీనివాసులు, నాగశేషమ్మ, భవిత మానసిక వికలాంగుల స్కూల్ టీచర్ బాబు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అజిత్, విజయ్, సన్నీ, టిడిపి నాయకులు హనుమంతు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న ఆల్ఫ్రెడ్ రాజు

అధైర్యపడొద్దు... అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - హోళగుంద

నాయకులు, కార్యకర్తలు అధైర్య పడొద్దని, అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తెలిపారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర సినిమా హాలులో టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరూ బెదరొద్దని తెలిపారు. వైసిపి ప్రభుత్వం పథకాలతో ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఇలాంటి పథకాల వల్ల పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. టిడిపి నాయకులు సిహెచ్.శేషగిరి, మండల కన్వీనర్ వీరన్న గౌడ్, ఆదాం, విష్ణువర్ధన్ రెడ్డి, కాకి సీతయ్య, మాజీ జడ్‌పిటిసి గజ్జహళ్లి తిమ్మారెడ్డి, రామలింగారెడ్డి, అశోక్ కుమార్ యాదవ్, రఘు ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, శేషప్ప పాల్గొన్నారు.

జాతీయ విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

బనవాసిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం జాతీయ విపత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాలయ జాతీయ విపత్తు కమిటీ ఛైర్మన్ ప్రిన్సిపల్ కె.సాగరిక, వైస్ ప్రిన్సిపల్ కె.చందిరన్, తహశీల్దార్ బి.జయన్న, గ్రామీణ సిఐ మంజునాథ్, ఫైర్ ఆఫీసర్ జి.రామాంజనేయులు, విద్యాలయ డాక్టర్ ఎం.రాజప్పలు సభ్యులుగా ఉంటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి.జయన్న, సిఐ మంజునాథ్, ఫైర్ ఆఫీసర్ జి.రామాంజనేయులు మాట్లాడారు. వివిధ విపత్తుల గురించి వివరించి, విపత్తులు సంభవించినప్పుడు ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.

Advertisement

Advt. No. CSC-SPV/AS/2022-23/01

Requirement of District Managers in Kurnool District for implementation of CSC Scheme

CSC E-Governance Services India Limited is looking for self-motivated, confident, dedicated, and committed candidates for filling up the vacancies in the cadre of District Manager.

The engagement shall be on contract basis initially for 1 year (may be extended depending on commendable performance). The application in plain paper must be sent to the designated officials of CSC-SPV within 7 (seven) days of publication of this AD. All required details are available at https://jaankari.csccloud.in/career.html

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT, AT: SECUNDERABAD

I.A.No. 395 OF 2021
IN
F.C.O.P 281 OF 2021

Between:
1.Mrs. Vasantham Jayasri @ Jayamma, Aged 40 years, Occ: Housewife
2.Master Vasantham Harish Reddy, S/o Vasantham Sreenivasulu, Aged 11 years, Occ:student, Being Minor Rep. By its mother and natural Guardian Mrs.Vasantham Jayasri, Both are R/o Salabad (V), Vontimitta (M), YSR Dist, A.P
.... Petitioners

AND

Vasantham Sreenivasulu, S/o V. Ramachandra Reddy, Aged 56 years, Occ:Advocate & Chartered Accountant, R/o12-10-587/60/19, Indiranagar Colony, Sitafalmandi, Secunderabad 500061, Presently residing at : Kurnool
.... Respondent

Please take notice that my client Mrs.Vasantham Jayasri @ Jayamma has filed a petition for partition and Separate Procession plaint filed U/sec 7(1) © of Family Courts Act against you and the same is pending on before Hon'le Judge, Family Court, Secunderabad and the Hon'ble Court has directed my client to informed you about the said case proceedings. The same is posted on **17-01-2023 at 10:30 AM.** Be present on the above date and time when the case will be taken up for consideration. You can appear in person or through counsel. Otherwise matter will be heard and decided as per the Law.

(BY ORDER OF THE COURT)

P.INDRA KUMAR,
ADVOCATE,
OFF.:108, PICKET SECUNDERABAD
500026, CELL: 9290675054

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT, AT :: SECUNDERABAD

F.C.O.P 281 OF 2021

Between:
1.Mrs. Vasantham Jayasri @ Jayamma, Aged 40 years, Occ: Housewife
2.Master Vasantham Harish Reddy, S/o Vasantham Sreenivasulu, Aged 11 years, Occ:student, Being Minor Rep. By its mother and natural Guardian Mrs. Vasantham Jayasri, Both are R/o Salabad (V), Vontimitta (M), YSR Dist, A.P
.... Petitioners

AND

Vasantham Sreenivasulu, S/o V. Ramachandra Reddy, Aged 56 years, Occ:Advocate & Chartered Accountant, R/o12-10-587/60/19, Indiranagar Colony, Sitafalmandi, Secunderabad 500061, Presently residing at : Kurnool
....Respondent

Please take notice that my client Mrs.Vasantham Jayasri @ Jayamma has filed a petition for partition and Separate Procession plaint filed U/sec 7(1) © of Family Courts Act against you and the same is pending on before Hon'le Judge, Family Court, Secunderabad and the Hon'ble Court has directed my client to informed you about the said case proceedings. The same is posted on **17-01-2023 at 10:30 AM.** Be present on the above date and time when the case will be taken up for consideration. You can appear in person or through counsel. Otherwise matter will be heard and decided as per the Law.

(BY ORDER OF THE COURT)

P.INDRA KUMAR,
ADVOCATE,
OFF.108, PICKET, SECUNDERABAD
500026, CELL: 9290675054

ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.,
ఇంటి. నెం. 46-1-సి, బుధవార పేట,
ప్రభుత్వ కంటి హాస్పిటల్ ఎదురుగా కర్నూలు 518 002

KDCC BANK KURNOOL

ఖాతాదారులకు విజ్ఞప్తి

1) 10 సంవత్సరములు పైబడి మా బ్యాంకు బ్రాంచీలలో లావాదేవీలు జరుపని సేవింగ్స్, కరెంట్, ఉద్యోగుల సహకార పరపతి సంఘములు, చేనేత సహకార సంఘములు మరియు వివిధ సహకార సంఘాల ఖాతాల వివరములు ''www.kurnooldccb.com'' వెబ్‌సైట్ నందు పొందు పరచడమైనది. కావున 10 సంవత్సరములకు పైబడి లావాదేవీలు జరుపని పై ఖాతాదారులు 20 రోజుల లోపు కె.వై.సి. పత్రములను సమర్పించి అకౌంట్‌ను యాక్టివేట్ చేసుకొనవలెనని మనవి. లేని పక్షములో RBI DEA Fund ఖాతాకు సంబంధిత ఖాతాలలో ఉన్న నిల్వ మొత్తము బదిలీ చేయబడునని తెలుపుచున్నాము.

2) 2 సంవత్సరములకు పైబడి మా బ్యాంకు బ్రాంచీలలో లావాదేవీలు జరుపని సేవింగ్స్, కరెంట్, ఉద్యోగుల సహకార పరపతి సంఘములు, చేనేత సహకార సంఘములు మరియు వివిధ సహకార సంఘాల ఖాతాల వివరములు "www.kurnooldccb.com" వెబ్‌సైట్ నందు పొందు పరచడమైనది. కావున ఖాతాదారులు 20 రోజుల లోపు కె.వై.సి. పత్రములు సమర్పించి అకౌంటును యాక్టివేట్ చేసుకొనవలెనని మనవి.

Date : 04.01.2023

Sd/- P. Ramanjaneyulu
Chief Executive Officer

KURNOOL MUNICIPAL CORPORATION

e-Procurement Notice

Tender Notice No.61-1 to 61-11/General Funds/EE&SE/Knl/22-23, dt.02-01-2023 (Short Tender) & Tender Notice No.19-1 to 19-6/15th Finance Commission Grant/EE&SE/Knl/22-23, dt.02-01-2023

Name of the Scheme	General Funds (Short Tenders)	15th Finance
No of works	11	06
Bid document download starting date	06/01/2023 at 5:30 P.M	07/01/2023 at 5:30 P.M
Bid document download end date	13/01/2023 at 4:00 P.M	25/01/2023 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	13/01/2023 at 5:00 P.M	25/01/2023 at 5:00 P.M
Commercial Bid Opening Date	13/01/2023 at 5:30 P.M	25/01/2023 at 5:30 P.M

Further details can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 8008403996.

Sd/-A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

అనాథ శవానికి అంతక్రియలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణానికి చెందిన సమాజసేవకుడు ఈపనగండ్ల శ్రీనివాసులు బుధవారం ఓ అనాథ శవానికి అంతక్రియలు నిర్వహించి ఔనత్యాన్ని చాటుకున్నారు. వివరాలు.. పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో ఓబులేసు అనే వ్యక్తి బిక్షాటన చేసుకుంటూ జీవించేవాడు. బుధవారం ఓబులేసు మృతి చెందాడు. విషయం తెలిసిన శ్రీనివాసులు పలుకూరి సురేష్ బాబు, క్రాంతి కుమార్, వైకుంఠ రథం డ్రైవర్ ఓబులేసు, మున్సిపల్ కార్మికులు ప్రసాద్, మైకెల్‌తో కలిసి అంతక్రియలు నిర్వహించారు.

అఖిల భారత ఒడ్డె ఓబన్న సేవా సమితి జిల్లా కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి - నంద్యాల

అఖిల భారత ఒడ్డె ఓబన్న సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల, కర్నూల్ జిల్లాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల బాల నరసింహుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఓబన్న పేరు మీద ఎన్నోసేవా కార్యక్రమాలు చేశామని, ఇపుడు మన ఐకాన్ ఓబన్న పేరు ప్రఖ్యాతలను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో బత్తుల సుబ్బారాయుడు, జెరిపేటి తిరుపాల్ బాబు, నూనెపల్లె సుబ్బారాయుడు, మంజుల చిన్న సుబ్బారాయుడు, చల్లా మద్దిలేటి(నంద్యాల), చల్లా వెంకటేష్, సాంబశివుడు, పల్లపు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరావు, శేషాగిరి, ఓర్సు శ్రీనివాసులు, జనార్దన్, రాము, రాజు(ఆర్మీ), మల్లికార్జున, శివకృష్ణ, పలుకూరు శివకృష్ణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా వెబ్ సైట్‌లో స్కూల్ రిజిస్ట్రేషన్ చేయించండి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల జనవరి 25వ తేదీ లోగా ఖేలో ఇండియా వెబ్ సైట్ నందు స్కూల్ రిజిస్ట్రేషన్ చేయించి అందులో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపల్, హెడ్మాస్టర్‌లకు జిల్లా విద్యాధికారిణి అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నమోదు పూర్తి అయిన తరువాత ఖేలో ఇండియా (స్కూల్ వర్షన్) యాప్‌ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసి అందులో పిఈటి/ఎస్ఏ(పిఈ) రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.

ఆక్యు పెంచర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

- రెండవ రోజు కొనసాగుతున్న ఆక్యు పెంచర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణంలో ఆవోపా సంఘం అధ్యక్షుడు సుంకు రాజేష్ ఆధ్వర్యంలో మూడవ తేదీ నుండి నిర్వహిస్తున్న ఆక్యు పెంచర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది. రాజస్థాన్‌కు చెందిన వైద్యులు రేవంత్ చౌదరి బుధవారం సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవోపా మండల అధ్యక్షులు సుంకు రాజేష్ మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణ బాబు ,కార్యదర్శి ఆదినేని రవి, కోశాధికారి పసుపుల సునీల్, ఆర్గనైజర్ కూరపాటి లక్ష్మీ నారాయణ చెంచు సుబ్బారావు బివి సుబ్రహ్మణ్యం ఐడియా బాబు లో పాల్గొన్నారు.

భారత భావి పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

ప్రజాశక్తి - బనగానపల్లె

భారత బావి పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయలేనని సిఐ సుబ్బరాయుడు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఏపీటీఎఫ్ బనగానపల్లె డివిజన్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను సిఐ సుబ్బారాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దేశం అభివృద్ధి జరగాలన్నా, పేరు ప్రఖ్యాతలు రావాలన్నా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.మధుసూదన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు జి. లింగమయ్య రాష్ట్ర కౌన్సిలర్లు డి.నాగరాజు, పి.సుబ్బరాయుడు, వి.సుబ్బరాయుడు, జె.రామకృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె. వెంకట కృష్ణుడు, ఇ.సుంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం మహానంది మండలం మేజర్ గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామంలో నిర్వహించిన 73వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, మహానంది ట్రస్టు బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ వడుగూరి రామకృష్ణుడు, గజ్జ పెద్దపకీరయ్య, ఎంపిటిసిలు వడుగూరి లక్ష్మీదేవి, చౌటుపల్లి నరసింహులు, సర్పంచ్ గడ్డం చంటి, మహానంది దేవస్థానం ధర్మకర్త గజ్జ సంపూర్ణ, తాసిల్దార్ జనార్దన్ శెట్టి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై నాగార్జున రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **రుద్రవరం :** జగనన్న పాలనలో ప్రతి ఇంటికిసంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. రుద్రవరం సచివాలయం పరిధిలోని దాసపల్లి కాలనీ, ఎస్సీ కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లిప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, వైసిపి నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య, దేవగుడి జాకీర్ హుస్సేన్, కొల్లం పుల్లయ్య, ఏరువా కృష్ణమూర్తి, బైరి బ్రహ్మం తాసిల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ అధికారి జ్యోతి, ఉపాధి ఏపీఓ ప్రతాప్, డాక్టర్ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, కార్యదర్శులు, మహమ్మద్ రఫీ అరవింద నాయక్, మౌనిక, వీఆర్వోలు వెంకటరమణ, యువకాంత్ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 41వ వార్డులో 68వ రోజు స్థానిక కౌన్సిలర్ పున్న రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ పున్న శేషయ్యతో కలిసి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి లబ్ధి పొందిన వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, ఫామ్ షావలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు శేషఫణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.


మహానంది మండలంలో..

రుద్రవరంలో..

నంద్యాలలో..

జిఒ నెంబర్ 1ను రద్దు చేయాలి

ప్రజాశక్తి- పత్తికొండ

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండలో చదువుల రామయ్య భవనం నుండి పట్టణ పురవీధుల గుండా చీకటి జీవో ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాసే విధంగా, ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు, ఎపిలో ర్యాలీలు, రోడ్డుషోలు, సభలు, సమావేశాలు జరపకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జగన్ అధికారం చేపట్టాక ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలపై నిర్బంధ కాండను ప్రయోగిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలకులు జాతీయోద్యమాన్ని అడ్డుకోవడం కోసం తీసుకువచ్చిన చట్టాన్ని స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జిఒ నెంబర్1ను తీసుకురావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో జిఒ 1 కాపీలను దగ్ధం చేస్తున్న సిపిఐ నాయకులు

ప్రతి విద్యార్థి విద్య మధ్యలో ఆగకూడదు

సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి -హోళగుంద

ప్రతి విద్యార్థి విద్య మధ్యలో ఆగిపోకూడదని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హోళగుందలో సీజనల్ హాస్టల్(కాలానుగున వసతి గహం) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహణ బాధ్యతలు అప్పగించామన్నారు. తల్లిదండ్రులు వలసలు వెళ్లడం వల్ల వారి పిల్లలు కూడా వారి వెంట వెళ్లి విద్యను మధ్యలో ఆగకూడదని ఉద్దేశంతో మొత్తం జిల్లాలో 71 సీజనల్ హాస్టళ్లను ప్రారంభించామన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో ప్రతి ఏటా వలసలు వెళ్లడం సర్వసాధారణం అన్నారు. సమయానికి వర్షాలు కురువకపోవడం, వర్షాలు కురిసిన పంటలు చేతికి రాకపోవడం వల్ల వలసలు వెళుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధికారి శ్రీనివాసులు కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజేశ్వరి ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ నాగరాజు సెల్ఫ్ గ్రూప్ మహిళలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ వేణుగోపాల్

సచివాలయం ద్వారా గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి-తుగ్గలి

సచివాలయాల ద్వారానే గ్రామాలు పూర్తిగా అభివృద్ధి జరుగుతుందని బొందిమడుగుల సచివాలయం కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు గ్రామాలలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అదేవిధంగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి తుగ్గలి,మద్దికెర, పత్తికొండ, క్రిష్ణగిరి, వెల్దుర్తి తదితర మండలాల్లో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఆ అభివృద్ధి చేసిన పనులే మరల ఎమ్మెల్యేగా ఆమెను గెలిపిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజల కోసం అహర్నిశలు ఎమ్మెల్యే శ్రీదేవి కష్టపడుతుందన్నారు. గడపగడపలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తుగ్గలి

కల్తీ విత్తనాలు అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటకు ప్రభుత్వం ఎకరాకు రు.60,000 నష్టపరహారం ఇవ్వాలని, కల్తీ విత్తనాలు ఇచ్చి రైతులను ముంచిన ప్రైవేటు విత్తన కంపెనీల పై తక్షణమే కఠిన చర్య తీసుకోవాలని, ప్రైవేట్ కంపెనీల ద్వారా కాకుండా ఆర్బికెల ద్వారా ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలను రైతులకు సకాలంలో అందించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు కౌల రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలన్నారు. ధర్నాకు మండలంలోని రైతులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రంగరాజు, సిఐటియు మండల కార్యదర్శి రంగస్వామి పాల్గొన్నారు.

ఇదేమి కర్మ మన రాష్ట్రానికి: టిడిపి

ప్రజాశక్తి-మద్దికెర

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో బుధవారం పత్తికొండ టిడిపి ఇన్‌ఛార్జి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి నాయకులు బిసి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతిని ప్రశ్నించిన వారిపై కేసులు, వివిధ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను నడ్డి విరుస్తున్నారని ఎద్దేవ చేశారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, మాజీ సర్పంచి వర్మ, మాజీ ఎంపిటిసి పులిశేఖర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షనేత పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామికం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రతిపక్ష నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గంలో పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం అప్రజాస్వామికమని కర్నూలు పార్లమెంట్ టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.సయ్యద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు పాలకపక్షంపై విమర్శలు చేయడం పరిపాటి అని, ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడం ఎంతవరకు సమంజసమని అన్నారు. సభలు, ర్యాలీలు జరుపుకోకూడదని చట్టం తేవడం ఇది జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పెట్టిన సభలకు జనాలు విపరీతంగా రావడంతో, ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి చీకటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. భవిష్యత్తులో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

కంది పంట దగ్ధం రూ.రెండు లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి- తుగ్గలి

మండలం పరిధిలోని రామలింగాపల్లికి చెందిన రైతు గోవింద్‌కు చెందిన ఆరెకరాలలో సాగుచేసిన కంది పంట బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. దీంతో రెండు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు రైతు తెలిపారు. రైతు మాట్లాడుతూ తమకున్న పొలంలో కంది పంటను వేశామని,కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కందిపంటిను పూర్తిగా నాశనం చేశారన్నారు. దీంతో ఆస్తి నష్టం జరగడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన తమ ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనను పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

ప్రతి పేదింట్లో ఆనందమే లక్ష్యం

గడప గడప లో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ప్రతి పేదింట్లో ఆనందం నింపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. 8వ వార్డులోని 20వ సచివాలయం నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు, జమ చేసిన నగదును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సిఎం జగన్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పథకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఇంటి వద్దకు వచ్చే వలంటీరు సమాచారం ఇస్తే చాలన్నారు. ఇంటి వద్దకే ప్రభుత్వ పాలన అందించాలనే ఉద్దేశంతోనే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. పెద్దపడఖానా కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యుడు అబ్రార్, బెస్త కార్పొరేషన్ చైర్మన్ తెలుగు అనిల్ కుమార్, పార్టీ నాయకులు షాకీర్, ఫరూఖ్, యూసుఫ్, బాసిత్, శ్రీను, ముస్తాక్, ఇమ్రాన్ అలీ, హుసేన్, మున్సి పల్ డిఇ గోపాలకృష్ణ, ఎఇ రాచయ్య, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

హాకీ క్రీడాకారుల ఎంపికకు మంచి స్పందన

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్ : జిల్లా హాకీ క్రీడాకారులు జూనియర్ బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని, హాకీ సంఘం జిల్లా కార్యదర్శి దాసరిసుధీర్ అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ గార్గేయపురం లో జరిగిన జూనియర్ బాలుర , సీనియర్ మహిళల ఎంపిక పోటీలను క్రీడాకారులను పరిచయం,చేసుకుని, ఎంపిక పోటీలను ప్రారంభించారు. కర్నూలు జిల్లాకు మంచి ప్రతిభకల నైపుణ్యంగల, హాకీ క్రీడాకారులు ఉన్నారని వారి కలలను మన విజయంతో నెరవేర్చాలని కోరారు. ఈనెల 14నుండి16 వరకు నంద్యాల జిల్లాలో జరిగే 12వ హాకీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ అంతర్ జిల్లా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా ట్రెజరర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ,పథకాలతో రావాలని జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికాడానికి కృషి చేయాలని అన్నారు. హాకీ సంఘం వైస్ ప్రెసిడెంట్ డి ప్రవీణ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ , శ్రీనివాసులు క్రీడాకారులు పాల్గొన్నారు.

శివ దీక్ష గురుస్వామి మృతదేహానికి మేయర్ నివాళులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

శివ దీక్ష గురుస్వామి బొమ్మన కష్ణారెడ్డి (77) మృతదేహాన్ని నగర మేయర్ బివై. రామయ్య నివాళులర్పించారు. బుధవారం 26వ వార్డు కష్ణానగర్ లోని గురుస్వామి నివాసానికి బివై. రామయ్య మృతదేహాన్ని సందర్శించారు. ఆయన దేవనగర్ సత్యనారాయణ స్వామి ఆలయంలో గత 30 ఏళ్ళుగా శివభక్తులకు మాలధారణ చేస్తూ, అలాగే 25 ఏళ్లుగా దాతల సహాయంతో శివదీక్షా భక్తులకు అన్నదానం చేస్తూ వచ్చారు. స్థానిక కార్పొరేటర్ లక్ష్మికాంత రెడ్డి, సిఎంఒ కో ఆర్డినేటర్స్ కర్నూలు కోఆర్డినేటర్లు శ్రీకాంత్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాయకులు కృష్ణచైతన్య తదితరులు రామయ్యతో పాటు ఉన్నారు.

గురుస్వామికి నివాళ్లు అర్పిస్తున్న మేయర్ రామయ్య

ప్రజాస్వామ్యం గొంతు నొక్కొద్దు

- జిఒ1 కాపీలు దగ్ధం
- పలు జిల్లాల్లో నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

రహదారిపై ర్యాలీలు, సభలను నియంత్రిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం పలు జిల్లాల్లో ఆందోళనలు, నిరసనలు తెలిపారు. వామపక్షాల ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. ఈ జిఒను తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని పలువురు నాయకులు హెచ్చరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. 'ప్రభుత్వం ఇచ్చిన జిఒ ప్రజాస్వామ్యం గొంతునొక్కేలా ఉంది' అని పలువురు మండిపడ్డారు. నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్‌లో నిరసన చేపట్టారు. నంద్యాల జిల్లా గాంధీచౌక్ సెంటర్‌లో జిఒ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. నందికొట్కూరు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆలూరు అంబేద్కర్ సర్కిల్‌లో సిపిఐ ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో అఖిలపక్ష, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ప్రభుత్వ తీరుపై పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంటూరు జిల్లా తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో నిరసన తెలిపి జిఒ కాపీలను దహనం చేశారు. మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్, దుగ్గిరాల, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో ఆందోళన చేపట్టారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద జిఒ కాపీలను దహనం చేశారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాన్ని జిఒ నంబర్ 1ను విడుదల చేయడాన్ని నిరసిస్తూ ఒంగోలులోని సాగర్ హోటల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా, చీరాలలో గడియారస్తంభం సెంటర్‌లో జిఒ ప్రతులను దహనం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో చేతికి సంకెళ్లు వేసుకుని సిపిఐ నాయకులు తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పాల్గొన్నారు. జిఒ1తో రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి జగన్ అవమానపరిచారని తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

నంద్యాల జిల్లా కేంద్రంలో జిఒ నెంబర్ 1 కాపీని దగ్ధంచేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ , తదితరులు

పెంచిన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని చెన్నంపల్లి, జొన్నగిరి, తుగ్గలి తదితర గ్రామపంచాయతీలో కొత్తగా మంజూరైన పింఛన్లను వైసిపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రంగనాథరెడ్డి, వైఎస్ ఎంపిపి ఎర్ర నాగప్ప, సర్పంచులు రామాంజనేయులు, ఓబులేసు విద్యా కమిటీ చైర్మన్ గుంత రాఘవేంద్ర సచివాలయాల్లో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అప్పటినుండి వృద్ధులకు, వితంతువులకు వివిధ రకాల పెన్షన్లను ప్రతి సంవత్సరం పెంచుతున్నామన్నారు. దీంతో ఒక్కో పింఛన్ రూ.2,750 అందిస్తున్నామన్నారు. గత సంవత్సరాల్లో ఏ ముఖ్యమంత్రి చేయని పనులను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపించారన్నారు. అదేవిధంగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాముడు, నారాయణస్వామి, రాజునాయక్, వైసిపి నాయకులు సుంకన్న, అనుమంతరెడ్డి, రంజాన్, సుభాన్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఆశ వర్కర్ పోస్టుకు రూ.ఐదు లక్షలు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎమ్మెల్యే, డిఎం అండ్‌హెచ్‌ఒలు ఆశ వర్కర్ పోస్టుకు రూ.5 లక్షలు ఇస్తేనే ఇస్తామంటూ డిమాండ్ చేశారని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రమీజాబి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆశ వర్కర్ పోస్ట్ ఇస్తానని చెప్పి నమ్మించి గుడిపాడుకు చెందిన ఆశ వర్కర్ పని చేస్తూ 60 సంవత్సరాలు వచ్చాయని రిటైర్మెంట్ చేశారు. కానీ తర్వాత కూడా ఆమెతో పనులు చేయించుకుని కోడలికి ఇస్తామని చెప్పి ఇప్పుడు మెడికల్ ఆఫీసర్ అలాగే ఎమ్మెల్యే రూ.3 లక్షలకు డబ్బులకు ఆశపడి నాగరాజు అన్న కోడలు దేవికి ఇస్తామని చెప్పారని తెలిసింది. ఆ పోస్టు నీకు ఇవ్వాలంటే ఐదు లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. నేను ఇవ్వలేనని, నా దగ్గర అంత స్తోమత లేదని, నా కొడుకు అనారోగ్యంతో ఉన్నాడని, ఏ పని చేయలేడు కాబట్టే ఈ పోస్టు ఇవ్వాలని కన్నీరు పెట్టుకుంది. నెల రోజులపాటు తిరుగుతూనే ఉన్నా నీకే ఇస్తామని చెప్పి ఎంపీ లెటర్ ఇచ్చినా కానీ ఆ లెటర్‌కు విలువ ఇవ్వకుండా డబ్బులకు ఆశపడి ఇవ్వలేదని పేర్కొన్నారు. కాబట్టి గతంలో ఎవరైతే ఆశ వర్కర్ చేసినారో ఆ కుటుంబంలో ఆ ఊరి కోడలు దేవికి ఆశ పోస్టు ఇవ్వాలని డిఎంహెచ్‌ఒకు విన్నవించుకున్నారు. ఆశ పోస్టును మూడు లక్షలకు అమ్ముకొని అన్యాయం చేస్తే డిఎంహెచ్‌ఒ ఆఫీస్‌ని, అలాగే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని ఎపి ఆశ వర్కర్స్ యూనియన్‌గా హెచ్చరిస్తున్నామని తెలిపారు.

ప్రజల కోసమే గడపగడపకు తిరుగుతున్నాం

డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

ప్రజల సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. బుధవారం డోన్ పట్టణం లోని 8 సచివాలయ పరిధిలో 12వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జాకిర్ హుస్సేన్, కౌన్సిలర్లు స్వర్ణలత, మోలాబి, ఫాతిమా, ఆర్టీరమణ, దార హరినాథ్‌రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నాగేంద్ర , రమాదేవి, వైసిపి నాయకులు పోస్ట్ ప్రసాద్ , సతీష్ , జనార్ధన్, శ్రీధర్ నాయుడు, డంకేష్ , సుధాకర్ , హుస్సేన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న చైర్మన రాజేష్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్
- జిల్లా వ్యాప్తంగా జీవో ప్రత్రులు దగ్ధం చేసిన నిరసన

జీవో కాపీని దగ్ధం చేసి నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ప్రభుత్వం ర్యాలీ, సభలను నియంత్రిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం స్థానిక గాంధీచౌక్ సెంటర్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 1 కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు డి.లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం కోసం సంవత్సరం పాటు పాదయాత్రతో పాటు అనేక ర్యాలీలు, సభలను నిర్వహించి అధికారంలోకి వచ్చాక ర్యాలీ, సభలను నియంత్రిస్తూ జీవో నెంబర్ 1నివిడుదల చేయడం నియంతృత్వ పాలనకు నిదర్శనమన్నారు. వైసిపి ప్రభుత్వం నవరత్న పథకాలు, అన్ని హామీలను అమలు చేశామంటూనే పెట్రోలు, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతుండడం వల్ల వాటి ద్వారా వస్తున్న (ట్యాక్స్) ఆదాయాన్ని ఏమాత్రం తగ్గించుకోకుండా ప్రజలపైన భారం వేయడంతో నిత్యవసర వస్తువుల ధరలు, సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. ఇవి చాలవన్నట్లు ఇంటి, చెత్త, నీటి పన్నులు, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ప్రతి నెలా 1వ తేదినే జీతాలు వేయాలని, పిఆర్సి, ఒపిఎస్ అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారని అన్నారు. మరోపక్క కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధం కావడం తగదన్నారు. కార్మికులంతా కనీస వేతనం కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకుండా ర్యాలీలకు, సభలకు అనుమతులు ఇవ్వద్దని, పోలీసు రాజ్యాంగం చేయాలని చూస్తుండడం నియంతృత్వానికి నిదర్శనమని, ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీ లాంటి వారే ప్రజలకు క్షమాపణ చెప్పిన మాటలను గుర్తుపెట్టుకోవాలని లేకుంటే వైసిపిని ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజాతంత్ర వాదులు, లౌకిక శక్తులంతా ఏకమై భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ (మిగతా 6లో..)

ఇళ్ల నిర్మాణాలు ముమ్మరం చేయాలి

- లే అవుట్లలో అన్ని వసతులు కల్పించండి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న లే అవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పనులను ముమ్మరం చేసి పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో యజ్ఞంషి చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాల్లో గృహ నిర్మాణాల పురోగతిపై నంద్యాల, ఆళ్లగడ్డ, పాణ్యం, బనగానపల్లి, డోన్, నందికొట్కూర్, ఆత్మకూరు నియోజకవర్గాల వారీగా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి కలెక్టర్ సుధీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల గృహాలను పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలోని 259 జగనన్న లేఅవుట్లలో మొత్తం 44,339 ఇళ్ల మంజూరులో ఇప్పటివరకు 24,362 గ్రౌండింగ్ అయ్యాయని, 8,018 బేస్మెంట్, 19,977 బిలో బేస్మెంట్, 2,103 రూఫ్, 2,585 రూఫ్ కాస్ట్ స్థాయిలో వుండగా, 10,757 పూర్తి కాగా ఇంకా 859 ఇంకా ప్రారంభం కాలేదన్నారు. ఆప్షన్ 3 థర్డ్ పార్టీతో గృహాలు నిర్మించి ఇవ్వాలని అనేక మంది లబ్ధిదారులు ముందుకు వస్తున్నారని హౌసింగ్ డీఈలు, ఏఈలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించి నిర్మాణాల నాణ్యత విషయంలో సంబంధిత డీఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆత్మకూరులో ఆప్షన్ 3 కింద 3700 గృహాలు మంజూరయ్యాయని వెంటనే గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని సంబంధిత డిఈ, ఏఈలను ఆదేశించారు. లే అవుట్‌లలో ఇచ్చిన ప్లాట్లలో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. చాగలమర్రి, శిరువెళ్ల, ఆత్మకూరు అర్బన్, బేతంచెర్ల మండలాల్లో నిర్మాణాలు చాలా వెనుకబడి ఉన్నాయని, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఈఈ మాధవరావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులు, హౌసింగ్ డిఈలు, ఏఈలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తెగ తాగేశారు

- రెండు రోజుల్లో
రూ.17 కోట్ల మద్యం విక్రయాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నూతన సంవత్సరం సందర్భంగా మందు బాబులు తెగ తాగేశారు. రెండు రోజుల్లో రూ.17.04 కోట్ల మద్యం విక్రయాలు సాగాయి. కొత్త ఏడాదిని పురస్కరించుకుని మద్యం దుకాణాల్లో విక్రయ సమయాన్ని అర్ధరాత్రి వరకు పెంచారు. మందుబాబులు దుకాణాల వద్ద కిక్కిరిసి కనిపించారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం మద్యం షాపుల వద్ద రెండు రోజుల పాటు సందడి వాతావరణం కనిపించింది. హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, దాబాలు, మినీ ఫంక్షన్ హాళ్లలో మందుబాబులు మద్యం మత్తులో చిందులేశారు. పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ లెక్క చేయలేదు. నంద్యాల జిల్లాలో 88 మద్యం దుకాణాల ద్వారా రూ.7.60 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఇందులో డిసెంబర్ 31న రూ.4.30 కోట్లు, జనవరి 1న రూ.3.30 కోట్ల అమ్మకాలు జరిగినట్లు సమాచారం. 21 బార్ల ద్వారా రూ. 58 లక్షల మద్యం విక్రయించినట్టు సమాచారం. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి 1 గంట వరకు రూ.9.81 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అదేరోజు రాత్రి 10 గంటల వరకు రూ.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 10 గంటల నుంచి 1 గంట వరకు రూ. 4 కోట్లకుపైగా అమ్మకాలు జరిగాయి. దీంతో ఒక్కరోజే రూ.9.81 కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. మరుసటి రోజు జనవరి 1న రూ. 7.59 కోట్ల మద్యం విక్రయించారు. ఈ రెండు రోజుల్లోనే మందు బాబులు రూ.17.04 కోట్ల మద్యం తాగేశారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో 166 మద్యం దుకాణాలు, 48 బార్లు ఉన్నాయి. మామూలు రోజులలో ఒక్కో జిల్లాలో రూ. 2.50 కోట్ల వ్యాపారం సాగేది. ఈ రెండు రోజులు మూడింతల ఎక్కువ వ్యాపారం జరిగింది. గత ఏడాది కేవలం రూ.3.50 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా ఈ ఏడాది భారీ స్థాయిలో విక్రయించారు.

ప్రాజెక్టుల పేరుతో భూములు లాక్కుంటే సహించం

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్

సదస్సులో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములు బలవంతంగా లాక్కుంటే సహించేది లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ రహదారులు, సోలార్ పవర్ ప్రాజెక్టలకు భూములు లాక్కొని ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కల్వకుర్తి నుండి నంద్యాల వరకు 167కె, కర్నూల్ నుండి అమరావతి వరకు 390 జాతీయ రహదారులు నిర్మాణం కోసం కేంద్రం సేకరిస్తున్న భూముల్లో నిర్వాసితులు, పిన్నాపురం వద్ద నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక నర్సింహయ్య భవన్‌లో ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ కుమార్, కార్యదర్శి ఏ.రాజశేఖర్, సహాయ కార్యదర్శులు టి .రామచంద్రుడు, వెంకటేశ్వర్లు మాట్లాడారు. భూముల సేకరణకు రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, ఎలాంటి నోటీసులు అందించకుండా బలవంతంగా, తక్కువ ధరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అన్యాయం చేస్తుందన్నారు. పిన్నాపురం గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ బాధితులకు ఒక్కో రైతుకు ఒక్కో విధంగా పరిహారం చెల్లించడం దుర్మార్గమన్నారు. అనేక సంవత్సరాల నుంచి పేదల సాగులో ఉన్న ప్రభుత్వ బంజరు భూములకు ఏమాత్రం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. భూమి లేని నిరుపేదలకు ఒక్క నయా పైసా కూడా చెల్లించకుండా, ఉపాధి కల్పించకుండా, కేవలం అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న వారికి మాత్రమే కొంత మేరకు చెల్లిస్తూ మిగిలిన రైతుల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. 167కె కల్వకుర్తి నుండి నంద్యాల వరకు జాతీయ రహదారికి కొత్తపల్లి, ఆత్మకూరు, వెలుగోడు, నంద్యాల మండలంలోని 22 గ్రామాల నుండి 547 ఎకరాలు భూసేకరణ చేస్తుందని, అందుకు సంబంధించి ఆయా మండలాల గ్రామాల్లోని రైతులు ఇప్పటికే రెండుసార్లు ఉన్నతాధికారులకు తమ అభిప్రాయాలను, సమస్యలను పరిష్కరించాలని అర్జీల రూపంలో విన్నవించుకున్నారని చెప్పారు. బండి ఆత్మకూరు మండలంలో బండి ఆత్మకూరు, పార్నపల్లె గ్రామాల్లో గజిట్‌లో లేని సర్వే నెంబర్లు సర్వే చేస్తూ అధికార పార్టీ అనునాయల భూములను కాపాడడం కోసం పేదల ఇల్లు పోయేలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. కర్నూలు నుండి అమరావతి వరకు నిర్మించే రహదారులకు నందికొట్కూరు, జూపాడు బంగ్లా, ఆత్మకూరు మండలాల్లో రైతాంగ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. జిల్లావ్యాప్తంగా భూసేకరణ ద్వారా నిర్వాసితులవుతున్న రైతులందరూ ఐక్యంగా ఉద్యమించాలని, 2013 భూ సేకరణ చట్టం అమలయ్యేలా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని నంద్యాల జిల్లాలో భూముల కోల్పోయిన రైతులందరికీ పెరిగిన ధరలకు మార్కెట్ ధర పైన మూడింతలుగా ధర నిర్ణయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో సభ ఖచ్చితంగా నిర్వహించి, రైతుల అభిప్రాయాలను తీసుకోవాలని, భూమిలేని నిరుపేదలకు కూడా 2013భూ సేకరణ చట్టం ప్రకారం, ఆర్ అండ్ ఆర్ యాక్ట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించి, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతుల అభిప్రాయం మేరకే భూములు తీసుకుంటారు : డిఆర్ఒ

ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో భూములు కోల్పోయిన రైతులతో సదస్సు అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్దకెళ్లి కలెక్టర్ ముందు తమ గోడు విన్నవించుకునే ప్రయత్నం చేయగా డిఆర్ఒ పుల్లయ్య రైతుల వద్దకు వచ్చి వారి అర్జీని స్వీకరించారు. ప్రాజెక్టులకు, రహదారులకు రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కోమని, వారి అభిప్రాయం మేరకే తీసుకుంటామని డిఆఒర్ తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు టి.వెంకటేశ్వర రావు, సుబ్బరాయుడు, సురేష్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు మార్క్, రామకృష్ణ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

డిఆర్ఒకు వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు, బాధిత రైతులు

మాట్లాడుతున్న అప్ప జోస్యుల సత్యనారాయణ

నేటి నుండి నాటక, సాహితీ ఉత్సవాలు

- రాష్ట్ర స్థాయి నాటక పోటీల ప్రదర్శన
- ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

అజో విభో కందాళం (అప్ప జోస్యుల, విష్ణుభోట్ల, కందాళం) ఫౌండేషన్, నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ సంయుక్త నిర్వహణలో 30వ వార్షిక తెలుగు రాష్ట్రాల నాటక, సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు నేటి నుంచి 8వ తేదీ వరకు నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు అజోవిభో కందాళం వ్యవస్థాపకులు అప్ప జోస్యుల సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక టౌన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక జీవితానికి అద్దం పట్టే నాటికల ప్రదర్శనలు ఈ నెల 5, 6, 7 తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రదర్శిస్తారని తెలిపారు. 8వ తేదీ నాటక పోటీల విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. సాహితీ, కళా అభిమానులు నాటక ప్రదర్శనలను తిలకించి, సాహితీ సమాలోచన సదస్సులలో పాల్గొని ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నిర్వాహక కమిటీ గౌరవ చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు, చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, కమిటీ కన్వీనర్ డిఎస్ఎన్ మూర్తి, కమిటీ సభ్యులు ఎస్ఆర్ఎస్ ప్రసాద్, పసుపులేటి జనార్ధన్, శేష ఫణి, శివరామిరెడ్డి, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి విరాళాల సేకరణ

ప్రజాశక్తి - మిడుతూరు

అంబేద్కర్ భవన నిర్మాణానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు రంగమ్మ, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉసేనమ్మ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఉప్పలదడి గ్రామంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భవనానికి అందరూ విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు లింగస్వామి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టిడ్కో ఇళ్ల తక్షణమే కేటాయించాలని కోరుతూ ఈ నెల 8న టిడ్కో గృహాల వరకు లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన టిడిపి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 8న సంజీవనగర్ గేట్ నుండి టిడ్కో గృహ సముదాయం వరకు నిర్వహించే ర్యాలీలో అర్హులైన లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

చాబోలు భూములను కాపాడండి

- ఎంపీ పోచాను కలిసిన చాబోలు రైతులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలకు కూత వేటు దూరంలో ఉన్న చాబోలు భూములను పరిశ్రమల హబ్, ట్రాన్స్ పోర్ట్ జోన్‌గా మార్చడానికి ఆపాలని, భూములను కాపాడాలని చాబోలు గ్రామ రైతులు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని బుధవారం కలిసి విన్నవించారు. పరిశ్రమలకు తీసుకుంటే తాము కూలీలుగా మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీ వెంటనే మున్సిపల్ కమిషనర్‌ను పిలిపించి మాట్లాడారు. నంద్యాలకి అతి సమీపంలో ఉన్న గ్రామాన్ని పరిశ్రమల హబ్‌గా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంగా ఉన్న నంద్యాల ఎలా విస్తరిస్తుందని నిలదీశారు. పరిశ్రమల హబ్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పరిశ్రమలు సుదూర ప్రాంతంలో పెట్టుకోవాలని, అర కిలోమీటర్లు కూడా లేని చాబోలు గ్రామంలోని భూములను పరిశ్రమలు హబ్‌గా ప్రకటించడం సరైంది కాదన్నారు. నిర్ణయాన్ని మార్చకపోతే తాను రైతుల పక్షాన ఆందోళనకు దిగుతానని కమిషనర్‌ను హెచ్చరించారు.

శాశ్వత భూహక్కు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం బిల్లాలపురం గ్రామంలోని రైతులకు వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో బాగంగా బుధవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషాలు 208 మంది రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిల్లాలపురం గ్రామానికి ఇప్పటివరకు రూ.4 కోట్ల వరకు సంక్షేమ అభివృద్ధి పనులను చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీనివాసులు, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపిపి శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, గ్రామ సర్పంచ్ సంకల రమణమ్మ, ఎంపిటిసి రామలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి మంజుష, విఆర్ఒ పద్మావతి, వైసిపి నాయకులు సంకల సుబ్బయ్య, రామకృష్ణ రెడ్డి, సంకల శ్రీరాములు, భూమా రామకృష్ణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

శాశ్వత భూహక్కు పట్టాలను రైతులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

రైతుల సంక్షేమమే వైసిపి లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

రైతుల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన రైతు దొనపాటి మద్దిలేటి రెడ్డి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజూరయిన రూ. 7 లక్షలు చెక్కును బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రైతు భార్య దూలపాటి నాగవేణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ విత్తనాలను, పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, తహసిల్దార్ రామకృష్ణ, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

జంగిల్ సఫారీలో పెద్ద పులులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బైర్లూటి జంగిల్ సఫారీ క్యాప్ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. గత రెండు రోజుల క్రితం సఫారికి వెళ్ళిన పర్యాటకులకు రెండు పెద్ద పులులు కనిపించాయి. పర్యాటకులు తీసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చెయ్యగా వైరల్‌గా మారింది. బైర్లూటి జంగిల్ సఫారీని మరింతగా అభివృద్ధి చేస్తే పర్యాటకుల పెరిగే అవకాశం ఉంది. ఈకో టూరిజం వచ్చే పర్యాటకులు ఈ టూరిజంలో ఉన్న వసతి గృహాలలో ఉండడంతోపాటు జంగిల్ సఫారీకి వెళ్లేందుకు అవకాశాలు ఉన్నాయి.

నల్లమల్ల అడవుల్లో సంచరిస్తున్న పెద్ద పులులు

ఆస్పత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలన

ఆళ్లగడ్డ : పట్టణంలోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను ఎమ్మెల్యే గంగుల బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి లోపల పనులు పూర్తి చేసి ప్రారంభించేల చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు ఆసుపత్రి పరిసరాలలో ఉన్న వేస్టేజ్‌ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారెడ్డి , ఎంపిపి గజ్జల రాఘవేంద్రా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాయబ్ రసూల్, మాదం మరియమ్మ, కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, యాదవాడ నర్సింహా రెడ్డి , కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ వైస్ ఎంపిపి నాసారీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట : ఎమ్మెల్యే

నంద్యాల అర్బన్ : విద్యార్థుల భవిష్యత్తుకు సిఎం జగన్‌మోహన్ రెడ్డి బంగారు బాట వేస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలోని 36వ వార్డులోని శ్రీ రామకృష్ణ విద్యాలయ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబ్‌లను ఉపయోగించుకుని విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి ప్రజల పత్రిక : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజాశక్తి పత్రిక ప్రజల పత్రిక అని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాశక్తి-2023 క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి, ప్రజాశక్తి నంద్యాల డివిజన్ ఇన్‌ఛార్జి మల్లికార్జున, విలేకరి మద్దయ్య యాదవ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాశక్తి పాటుపడుతుందని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచిన పత్రిక ప్రజాశక్తి అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్, నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, బనగానపల్లె పట్టణ అధ్యక్షుడు ఖాసీంబాబు, నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భూషన్న, పట్టణ 13వ వార్డుమెంబర్ అబ్దుల్ కలాం, 2వ వార్డ్ మెంబర్ నాగేంద్రరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వర రెడ్డి, టిడిపి నాయకులు పుల్లారెడ్డి, నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా, ప్రజాశక్తి విలేకరులు చంద్రశేఖర్, కోవెలకుంట్ల విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** ప్రతి అక్షరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజాశక్తి దినపత్రిక సాగుతుందని తాసిల్దార్ వెంకట శివ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగేంద్రుడు, జూనియర్ అసిస్టెంట్ రంజిత్, వీఆర్వో నీలకంఠేశ్వర, జర్నలిస్టులు జిసి నాగయ్య, ఇమామ్‌సా, నాగమద్దిలేటి, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** సమాజంలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి నిజాలను నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ఏకైక పత్రిక ప్రజాశక్తి అని తహశీల్దార్ సిరాజుద్దీన్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్లను తహశీల్దార్ సిరాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో ప్రజాశక్తి దినపత్రికను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు ముందుకు మరింతగా తీసుకెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవణమ్మ, సీనియర్ అసిస్టెంట్ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ సిరాజుద్దీన్

స్వయం ఉత్పత్తులతో అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - పాములపాడు

జాతీయ వ్యవసాయ సంస్థ, ఎస్ఎఫ్ఏసి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకంలో రైతులే గ్రామాలలో మన ఊరి నేస్తాలుగా ఏర్పడి వారి వారి ప్రాంతాలలో రైతులకు సంబంధించి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకొని తద్వారా అభివృద్ధి చెందాలని ఉద్యాన శాఖ అధికారి హరినాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వాడాల గ్రామంలో మన ఊరి నేస్తాల సంఘాల ద్వారా నిర్మిస్తున్న కలెక్షన్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్వయం ఉత్పాదులతో విత్తనాలు కొనవసరం లేకుండా ధాన్యం వేరే వాళ్లకు అమ్మకుండా కొన్ని రైతులకే సరఫరా చేయడం వలన రైతులే లాభపడవచ్చని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ శివ పుల్లారెడ్డి, బోర్డ్ డైరెక్టర్లు ఎస్ చంద్రకళ, బి శ్రీనివాసులు, బి నర్సింహులు, జే బాలు నాయక్, బి మహేశ్వరరావు, సీఈఓ సురేష్ కుమార్, అకౌంటెంట్ ఇస్మాయిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం అన్యాయం : ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

కుప్పంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని, తీవ్రంగా ఖండిస్తూనని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలను టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలు, బహిరంగ సభలలో బయట పెడతాడనే భయంతో జగన్ రెడ్డి కుప్పంలో పోలీసులను ఉపయోగించుకోని ఆంక్షలతో అనుమతి లేదంటూ అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు నిరసన తెలియచేసే హక్కు లేదా అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

నేడు పగిడ్యాలకు ఎమ్మెల్యే రాక

ప్రజాశక్తి - పగిడ్యాల

నేడు పగిడ్యాలకు నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ వస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పగిడ్యాల మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే హాజరవుతున్నారని చెపాపరు. మండలంలో నూతనంగా 104 పింఛన్లు మంజూరయ్యాయని, స్థానిక ఎంపిడిఒ కార్యాలయం అవరణలో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. జెడ్పిటిసి, ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు

నందికొట్కూరు : బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలను బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నందికొట్కూరు పట్టణ నిరాశ్రయుల వసతి గహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శబరి హాజరై నిరాశ్రయుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వసతి గృహంలో నిరాశ్రయులకు కల్పిస్తున్న సౌకర్యాలను నిర్వాహకులు సామెల్ రాజును అడిగి తెలుసుకున్నారు.

రేషన్ షాప్‌ను తహాశీల్దార్ తనిఖీ

బండి ఆత్మకూర్ : మండలంలోని పార్నపల్లి గ్రామంలోనిరేషన్ షాపును తాసిల్దార్ ఉమారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుప్రియ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ మాఫియా గురించి మండలంలోని ప్రజలు వీఆర్వోలకు, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : వైసిపి

ప్యాపిలి : వైసిపి కన్వీనర్లు వాలంటీర్లను సమన్వయం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెల్లాలని డోన్ నియోజకవర్గ పరిశీలకులు కోన మురళీధర్ రెడ్డి, మీట్ చైర్మన్ శ్రీరాములు, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్రెడ్డి, మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తి అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో బోరెడ్డి పుల్లారెడ్డి, బోరా మల్లికార్జున రెడ్డి, రామసుబ్బయ్య, జంగం చంద్రశేఖర్, కొండయ్య, రాజా మురళి, చంద్రశేఖర్ రెడ్డి, రసూల్, అలహాబాద్ బాలయ్య పాల్గొన్నారు.

అటవీ సంపద కాపాడాలి

- రుద్రవరం రేంజర్ శ్రీపతి నాయుడు

చాగలమర్రి : నల్లమల అడవి సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని రుద్రవరం రేంజర్ శ్రీపతి నాయుడు కోరారు. చాగలమర్రిలో ప్రసాద్ అనే వ్యక్తి టేకు టింబర్ డిపో ఏర్పాటు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటవీ సంపద కాపాడుట ఒక అటవీశాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు సహకరించాలని అన్నారు. అటవీ సిబ్బంది కూడా విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పారెస్టర్ కిషోర్ కుమార్, యఫ్‌బిఓలు మదన్ గోపాల్, సుభాష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలలో భాగంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వర రెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాదుల శివశంకర్ రెడ్డి, నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, సైకిల్ షాప్ మహబూబ్ వలి, కుమ్మరి సురేష్, అంబటి రవి కుమార్ రెడ్డి, ఎల్లయ్య, సుదర్శన్ రెడ్డి, కోనేటి దుర్గ, కష్ణా రెడ్డి, మమ్ముదా, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ నవరత్నాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

(5వ పేజీ తరువాయి..) కార్యదర్శి పుల్లా నరసింహులు, సీనియర్ నాయకులు తోటమద్దులు, నాయకులు మాదాల శ్రీనివాసులు, జైలాన్ డివైఎఫ్ఐ జిల్లా, పట్టణ కార్యదర్శులు అవుకు లక్ష్మణ్, శివ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** రాష్ట్రప్రభుత్వం ధర్నాలు, రాస్తారోకోలపై తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కరీం భాష డిమాండ్ చేశారు. **ప్యాపిలి :** ర్యాలీ, సభలను నియంత్రిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 1ని రద్దు చేయాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాగేంద్ర, రవికుమార్, ఇలియాజ్, ఎం.రామంజి, శీను పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు బాలయ్య, బిఎస్‌పి నాయకులు స్వాములు, మైనార్టీ నాయకులు సోడా బాషా, వైఆర్‌డిఎస్ అధ్యక్షులు షర్ఫుద్దీన్ అలీలు నిరసన చేపట్టారు. అనంతరం జీవో కాపీని దగ్ధం చేశారు. **ఆత్మకూర్ :** పట్టణంలో జీవో నెంబర్1 కాపీలను సిపిఎం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు ఎన్.స్వాములు, సురేంద్ర, మాభాష, నాగేంద్రబాబు, ప్రజా సంఘాల నాయకులు రాముడు,రైట్ బాషా, అస్లాం, రవి, భాస్కర్, సుబ్బు, మెట్ల బాబు, రమేష్, బాష, మూర్తి తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** పట్టణంలోని బేతంచెర్ల సర్కిల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, కె.నాగరాజు, శ్రీరామనగర్, తారకరామ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి షేమిమ్ బేగం, అక్బర్ బాషా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి, సహాయ కార్యదర్శి శ్రీను, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తెలుగు విజయ్, సిపిఎం నాయకులు సుధాకర్, నాగరాజు, సుంకన్న, దేవేంద్ర, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో వ్యకాసం, సిఐటియు ఆధ్వర్యంలో జీవో నెంబర్ 1 కాపీని దగ్ధం చేసి నిరసన తెలిపారు. వ్యకాసం జిల్లా నాయకులు పి పక్కిర్ సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, నాయకులు కె.మద్దిలేటి, వేణుగోపాల్, మునిస్వామి, వెంకటేశ్వర్లు, మధు గౌడ్, వెంకటేష్, గోవర్ధన్, ఖాజా హుస్సేన్, సుభాన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో జీవో 1 కాపీలను దగ్ధం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు

డోన్‌లో రాస్తారోకో చేపడుతున్న నాయకులు

ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రకృతి వ్యవసాయంతోనే నేల సారవంతంగా ఉంటుందని సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులతో చర్చ కార్యక్రమాన్ని సీనియర్ శాస్త్రవేత్త నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నరేంద్ర రెడ్డి ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత గురించి వివరించారు. మన ఇంటికి సరిపడినన్ని ప్రకృతి సేద్యంతో పండించాలని సూచించారు. సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి, శాస్త్రవేత్తలు రమణయ్య, బాలరాజు, ఆదినారాయణలు మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని, తద్వారా సేంద్రియ కర్బనాన్ని పెంచగలమన్నారు. అలాగే పంటల మార్పిడిపై వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రవి గౌడ్, టెక్నికల్ ఏవో నాగేంద్రప్రసాద్, ఎంఎఓ కృష్ణ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి

విపక్షాలను టార్గెట్ చేయడానికి జీవో నెంబర్ 1 : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

విపక్షాలను టార్గెట్ చేసుకొని జీవో నెంబర్ వన్‌ను సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జారీ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపికి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి దిగజారుడు జీవోలు అమలు చేసిన ప్రభుత్వం ఏదంటే అది వైఎస్‌ఆర్సిపినే అన్నారు. పరిపాలనపై నమ్మకం ఉంటే వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు అమడాల మద్దిలేటి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, బివి ప్రసాద్ రెడ్డి, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అభిరుచి బాల మద్దిలేటి, వల్లంపాటి నారాయణరెడ్డి, వల్లంపాడు జగదీశ్వర రెడ్డి, చిన్న కొప్పెర్ల వెంకటసుబ్బారెడ్డి, పొట్టిపాడు సుబ్బారెడ్డి, కాట్రేడ్డి మల్లికార్జున్ రెడ్డి, పెనుకొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

పింఛన్‌తోనే పేదలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు పింఛన్‌తోనే ఆర్థిక భరోసా కలుగుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ తెలిపారు. బుధవారం కొత్తపల్లిలో ఎంపీడీవో మేరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండలానికి నూతనంగా మంజూరయిన 142 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, ఎపిఎం పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల, డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న, సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్, విజయ్ కుమార్, మారెన్న, ఎంపిటిసి శివన్న, జగనన్న కాలనీల మండల కో ఆర్డినేటర్ పరశురాముడు, వైసిపి మండల నాయకులు రఫీ, శ్రీనాథ్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నారాయణ, సుబ్బరాయుడు, శ్రీనివాసులు యాదవ్, రమేష్, ప్రసాద్, సుబ్బన్న, లక్ష్మన్న పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** పట్టణంలోని వైస్సార్ నగర్ సచివాలయంలో కౌన్సిలర్ సావిత్రమ్మ, వార్డ్ ఇంచార్జి రమణ నూతన పింఛన్లను పంపిణీ చేశారు. **ఉయ్యాలవాడ :** మండలంలోని 11 గ్రామాలలో 89 కొత్త పింఛన్‌దారులకు రూ.2 లక్షల 36 వేల 250 నగదు పంపిణీ చేశామని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపారు. మండలంలో పాత పింఛన్లతో కలిపి 3842 పింఛన్లకు ఒక కోటి 54 లక్షల 6,250 ప్రతినెలా వికలాంగులకు, వితంతువులకు, వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. **సంజామల :** మండలంలో 146 మందికి మంజూరైన కొత్త పింఛన్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంజామలలో పంపిణీ చేశారు. ఎంపీడీవో విజయ్ కుమార్ రెడ్డి, చిన్నబాబు, గుండం సరి ప్రకాశ్ రెడ్డి, మండల అధ్యక్షురాలు పోచారం రమాదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలోని ఆలమూరులో సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, కార్యదర్శి పాములేటి, వైసీపీ నాయకులు పాణ్యం చంద్ర, నాగేష్ ,బ్రహ్మయ్య, లక్ష్మి నారాయణ, జయరాముడు, శూలం ప్రభాకర్, హరినగరం లో కార్యదర్శి శివకృష్ణ, వైసిపి నాయకుడు నాగముని, చిత్రేనిపల్లెలో సర్పంచ్ వరలక్ష్మి, వైసిపి నాయకుడు చిన్న మాధవ, వెల్ఫేర్ అసిస్టెంట్ వినోద్‌లు కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలోని శ్రీ సాయిబాబా కళ్యాణ మండపంలో ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువురెడ్డి, వైసిపి నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, ఎంపిడిఒ సుబ్బరాజు, నాయకులు హనుమంతగుండం, సింగిల్ విండో అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అంకిరెడ్డి పల్లె లక్ష్మి కాంత్ రెడ్డి, బాబు, తుమ్మలపెంట తోట మల్లేశ్వరరెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, సర్పంచులు ఎం రాజారెడ్డి, గురువు రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, సత్తిగాడు, రామిరెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, మలక ఉసేని, వెంకటేశ్వర రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని జైకిసాన్ పార్కులో కమిషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుసేన్, రాధిక, కరీస్మా, లక్ష్మీదేవి, చాంద్ బాష, హమీద్ మియ్యా, నాయకులు రాజశేఖరప్ప, శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోగురు ఆర్థర్

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పేదలకు ప్రత్నామాయం చూపి ఖాళీ చేయించండి

- సిపిఐ (ఎంఎల్), కాంగ్రెస్, ఆవాజ్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె హైవేలో వున్న పేదప్రజలకు ప్రత్యామ్నాయం చూపకూండా ఖాళీ చెయ్యాలని చెప్పడం సరైందికాదని, ప్రత్యామ్నాయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని సిపిఐ (యంయల్) జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, ఆవాజ్ కమిటీ నాయకులు బాబుల్లా డిమాండ్ చేశారు. బుధవారం అక్కడి ప్రజలతో కలసి వారు డిఆర్‌డిఒ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూనేపల్లే హైవేలో అటుఇటు చాలా మంది పేదలు గుడిసెలు వేసుకొని కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రోడ్డు విస్తరణ కోసం గుడిసెలు వున్న పళంగా ఖాళీ చేయిస్తే వారు ఎక్కడికి వెళ్లాలని అధికారులను ప్రశ్నించారు. ప్రత్యామ్నాయంగా ఇంకో చోట స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకూ అండగా నిలబడి పోరాడుతామని తెలిపారు.

డిఆర్‌ఒకి వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్ష నాయకులు

సచివాలయం కార్యదర్శి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని పెద్దకంబలూరు సచివాలయం కార్యదర్శి పసరపాడు వాసి వెంకటయ్య (42) బుధవారం ఆకస్మిక మృతి చెందారు. ఇతనికి భార్య ఇందిరా ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. విషయం తెలిసిన ఎంపీడీవో మధుసూదనరెడ్డి గ్రామానికి చేరుకుని నివాళులు అర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం మండల పరిషత్ కార్యాలయం తరపున రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పర్యవేక్షణ అధికారి వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ ఇద్రూస్, కార్యదర్శులు మునయ్య, కళావతి, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

సిరివెళ్ల : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని వీరారెడ్డి పల్లె గ్రామ సర్పంచి మందాల రాధిక శివారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో సర్పంచి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో జరగాల్సిన పనులు, రోడ్లు, నీటి కొళాయిలు, జలజీవన్, చెత్త వేయు షెడ్, ఇతర సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచి వినోద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట రాయుడు, గ్రామ వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

9న అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్ష

నంద్యాల కలెక్టరేట్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నందు స్టాఫ్ అసిస్టెంట్ క్యాటగిరీ పోస్టుల నియామకలకు ఈ నెల 9న ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు కేడీసీసీ బ్యాంకు సిఈఓ పి.రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేటాయించిన పరీక్షా కేంద్రం, తేది, విధి విధానాలకు సంబంధించి కాల్ లెటర్ డౌన్ లోడ్ చేసుకోవడానికి ఐబిపిఎస్ వారు లింక్ ఇచ్చారన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వారి కాల్ లెటర్‌ను వెబ్సైట్ www.kurnooldccb.com ను సందర్శించి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.

మినుము పంటలో పొలంబడి కార్యక్రమం

ఆత్మకూరు : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో మినుము పంటలో పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందడమే పొలంబడి ముఖ్య ఉద్దేశమని వివరించారు. మినుములో పురుగులు, తెగులు, నీటి యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ మహేష్, లతమ్మ, వ్యవసాయ సహాయకులు లక్ష్మి నరసింహ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

రుద్రవరం : ప్రపంచ అంధుల పితామహుడు 'లూయిస్ బ్రెయిలీ 214 వ జయంతి వేడుకలు స్థానిక ప్రత్యేక అవసరాలు గల పిల్లల శిక్షణ, ఆ పిల్లల మండల విద్యా వనరుల కేంద్రం బుధవారం నిర్వహించారు. భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు వి.నీలకంటేశ్వరరావు, ఎస్.ఖాదర్ బాషా, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

శిరివెళ్ల : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ వెంకట సుబ్బమ్మ తెలిపారు. బుధవారం స్థానిక అంగన్వాడీ కేంద్రం ఆళ్లగడ్డ ప్రాజెక్ట్-1వ సెంటర్‌లో అంగన్వాడీ టీచర్ వెంకట సుబ్బమ్మ సమక్షంలో గర్భిణికి శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 1వ సచివాలయ మహిళా పోలీసు జయ హాజరై గర్భిణికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాను, వహిదా, కుర్షిత్, రేష్మ, ముంతాజ్, తల్లులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి సిఎం కృషి : వైసిపి

బేతంచెర్ల : వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వైసిపి మండల సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వికలాంగుడైన జయరాం రెడ్డికు మంత్రి బుగ్గన, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి సహాయ సహకారాలతో వికలాంగుల స్కూటీ మంజూరు కాగా ఆయన అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, సూర్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి క్షమాపణ చెప్పాలి : సిఐటియు

కోవెలకుంట్ల : వీఆర్ఏ, వీఆర్వోల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి క్షమాపణ చెప్పాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఏం సుధాకర్, విఆర్ఏ సంఘం నాయకులు సత్యరాజు, శివరాం, రమేష్, వీఆర్వో సంఘం నాయకులు లక్ష్మన్న, మద్దిలేటి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించి స్థానిక ఎమ్మార్వో పుష్ప కుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు బాబు, రమేష్ ,సుబ్బరాయుడు, మద్దిలేటి, వీఆర్వోలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వయోజన విద్య కేంద్రాలలో విద్య ద్వారా స్త్రీలను జాగృతి పరుస్తూ స్వయం ఉపాధి నిమిత్తం ఫినాయిలు తయారు చేసే విధానం చేయడం, నేర్పించడం జరిగింది. సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో ఉన్న విద్య సెంటర్లను విజిట్ చేసి విద్య నేర్చుకోవడం ద్వారా ఉపయోగాలను తెలియచేస్తూ, వారిని జాగ్రత్త పరుస్తూ స్వయం ఉపాధి నిమిత్తమై ఫినాయిల్‌ను తయారు చేయడంపై ఎల్ఐటి కో-ఆర్డినేటర్ జోసఫ్ కుమార్ మహిళలకు శిక్షణ ఇచ్చారు. సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో ముందుండాలన్నారు.

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

IA 644/2022 OS 256/2022

డి.మహబబ్ బాషా. ...అర్జీదారు

-Vs-

యస్.నూర్ అలి
Since Died by Rep his Lrs
1) ఎస్.అశాబి W/o లేట్ నూరుఅలి
2) ఎస్.పర్విన్ D/o లేట్ నూరుఅలి
All R/o కొండ పేట, డోన్ (గ్రా & మం),
నంద్యాల జిల్లా. ...రెస్పాండెంటు

నోటీసు

సదరు నెంబరు లోని అర్జిదారు అయిన మీపై ప్రాంసరీ నోటుబాకి నిమిత్తము రాబట్టుకొనుటకై దావా మెషల్ దాఖలు చేసియున్నాడు. ఈ విషయమై మీకు ఆక్షేపణలు వున్న ఎడల 24/1/2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట మీకు గానీ మీ తరపున వకీలు ద్వారా గానీ ఈ కోర్టులో మీరు హాజరై పై కోర్టు వారితో ఆక్షేపణలు తెలియజేయవలెను అట్లు లేని యెడల సదరు విషయమై నీ పరోక్షముగా విచారించి తీర్మానము చేయబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 24/1/2023

జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
వాది తరపు అడ్వకేట్స్,
డోన్, నంద్యాల జిల్లా.
సెల్ : 9440356026

మహారాజ శ్రీ గౌరవనీయులైన డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

OS 256/2022

డి.మహబబ్ బాషా. ...వాది

-Vs-

యస్.నూర్ అలి
Since Died by Rep his Lrs
1) ఎస్.అశాబి W/o లేట్ నూరుఅలి
2) ఎస్.పర్విన్ D/o లేట్ నూరుఅలి
All R/o కొండ పేట, డోన్ (గ్రా & మం),
నంద్యాల జిల్లా. ...ప్రతివాదులు

సమన్లు

పై నెంబరు దావాలో వాది ప్రతివాదిపై ప్రాంసరిబాకీ రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసివున్నాడు. సదరు దావా వాయిదా 24/1/2023వ తేదిన వున్నది. దావా నందు ప్రతివాది పై తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు గానీ మీ తరపున వకీలు గారు గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 24/1/2023

జి.శేషశయనరావు,
యం.శ్రీరాములు,
వాది తరపు అడ్వకేట్స్,
డోన్, నంద్యాల జిల్లా.
సెల్ : 9440356026

రూ.2.50 కోట్లతో ఎద్దుపెంటకు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-డోన్

డోన్ మండలం ఎద్దుపెంట గ్రామానికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో రూ.2.50 కోట్లతో డిటి రోడ్డు నిర్మిస్తున్నామని ఎంపిపి రేగటి రాజశేఖర్ తెలిపారు. బీటి రోడ్డు రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డోన్ ఎంపిపి కమలాపురం రేగటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆశీస్సులతో గత ప్రభుత్వాల హయాంలో జరగని అనేక పనులు చేశామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఎవరు చేయలేని విధంగా ఎద్దుపెంట గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, పంచాయతీరాజ్ శాఖ ఎఇ.మహేష్, జడ్పిటిసి బద్దెల రాజకుమార్ , వైస్ ఎంపిపి అరవ ఎర్రిస్వామి, గ్రామ సర్పంచి బంగారు జయచంద్ర వైస్ సర్పంచి హరికృష్ణ, ఎద్దుపెంట సిద్ధార్థ కృష్ణారెడ్డి ,వైసిపి నాయకుడు అరవ లచ్చప్ప, మిద్దెపల్లె తిమ్మారెడ్డి,, రామచంద్రా రెడ్డి వార్డ్ మెంబర్ మిద్దెపల్లె రామాంజనేయులు, మిద్దపల్లె కురువ సుధాకర్ , ఎద్దుపెంట బలిజహరి పాల్గొన్నారు.

ఎద్దుపెంట గ్రామానికి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపిపి రేగటి రాజశేఖర్

ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.,
ఇంటి. నెం. 46-1-సి, బుధవార పేట,
ప్రభుత్వ కంటి హాస్పిటల్ ఎదురుగా కర్నూలు 518 002
KDCC BANK KURNOOL

ఖాతాదారులకు విజ్ఞప్తి

1) 10 సంవత్సరములు పైబడి మా బ్యాంకు బ్రాంచీలలో లావాదేవీలు జరుపని సేవింగ్స్, కరెంట్, ఉద్యోగుల సహకార పరపతి సంఘములు, చేనేత సహకార సంఘములు మరియు వివిధ సహకార సంఘాల ఖాతాల వివరములు "www.kurnooldccb.com" వెబ్‌సైట్ నందు పొందు పరచడమైనది. కావున 10 సంవత్సరములకు పైబడి లావాదేవీలు జరుపని పై ఖాతాదారులు 20 రోజుల లోపు కె.వై.సి. పత్రములను సమర్పించి అకౌంట్‌ను యాక్టివేట్ చేసుకొనవలెనని మనవి. లేని పక్షములో RBI DEA Fund ఖాతాకు సంబంధిత ఖాతాలలో ఉన్న నిల్వ మొత్తము బదిలీ చేయబడునని తెలుపుచున్నాము.

2) 2 సంవత్సరములకు పైబడి మా బ్యాంకు బ్రాంచీలలో లావాదేవీలు జరుపని సేవింగ్స్, కరెంట్, ఉద్యోగుల సహకార పరపతి సంఘములు, చేనేత సహకార సంఘములు మరియు వివిధ సహకార సంఘాల ఖాతాల వివరములు "www.kurnooldccb.com" వెబ్‌సైట్ నందు పొందు పరచడమైనది. కావున ఖాతాదారులు 20 రోజుల లోపు కె.వై.సి. పత్రములు సమర్పించి అకౌంటును యాక్టివేట్ చేసుకొనవలెనని మనవి.

Date : 04.01.2023

Sd/- P. Ramanjaneyulu
Chief Executive Officer